ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఉదయం
PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

విజయవాడ
సోమవారం
17—12—73
THE ANDHRA PATRIKA
Regd. H. No.506

సంపుటం : 60
సంచిక : 251
పుటలు : 4
వెల : 16 పైసలు

సాధన సంక్రాంతి సంజీవి

## ఉస్మానియా యూనివర్శిటీ ఆవరణలోని కాలేజీలు, హాస్టళ్లు మూసివేత: విద్యార్థుల మధ్య ఘర్షణల ఫలితం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 16 : ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారులు, విన్న జరిగిన రెండు సంఘటనలలో ముగ్గురు విద్యార్థులు కత్తి పోట్లకు గురిఅయిన కారణంగా, విశ్వవిద్యాలయ ఆవరణలోని కాలేజీలను మూసివేసినట్లు ప్రకటించారు. హాస్టలు విద్యార్థులు కూడా తిరిగి నోటీసు ఇచ్చేవరకు హాస్టల్సు కాళీచేయాలని కూడా ఆదేశించారు.

విశ్వవిద్యాలయం ఆవరణ దగ్గరలో ఒక బస్సుస్టాప్‌వద్ద నిన్న మధ్యాహ్నం జరిగిన ఒక సంఘటన పలితంగాలా విద్యార్థి శ్రీ ఇంద్రసేనరెడ్డి కత్తిపోట్లకు గురి అయినాడు. ఆతనిని వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. ఆతని స్థితి అంత ప్రమాదకరంకాదని చెప్పబడుతున్నది.

పోలీసుల కథనం ప్రకారం, కాలేజీలో విద్యార్థులను చేర్చుకొనడాన్ని గురించి ఇద్దరు విద్యార్థుల మధ్యగలటా వచ్చింది. ఆ దోపను పోతున్న శ్రీ ఇంద్రసేనరెడ్డి జోక్యం కలిగించుకొని, ఆ విద్యార్థులు ఇద్దరిని విడదీయడానికి ప్రయత్నించాడు. ఆ ఇద్దరు విద్యార్థులలోను ఒకరు శ్రీ రమణి అనే ఎం. ఎ. (గణితం) విద్యార్థిపోట్లు పొడిచి, పారిపోయినట్టు అలా పేంచబడుతున్నది.

ఈ సమాచారం తెలియగానే పోలీసు కమిషనర్ శ్రీ పి. వి. జి. కృష్ణమాచార్యులు, డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. విజయరామారావు ఆసిస్టెంటు కమిషనర్ శ్రీ కె. నరసింహం విశ్వవిద్యాలయం ఆవరణకు హుటాహుటాని వెళ్లి, మరుసు జాగ్రత్తకోసం పోలీసు బందోబస్తు చేశారు.

ఈ సంఘటనకు, ఆవరణలో జరిగిన పూర్వసంఘటనలకు సంబంధం లేదని పోలీసులు చెబుతున్నారు.

అఖిలభారతీయ విద్యార్థి పరిషత్తు పట్టణ శాఖవారు ఈ సంఘటనను ఖండిస్తూ, నేరస్థులను పట్టుకొనడానికిగాను, దీనిని గురించి సమగ్రంగా దర్యాప్తు జరగాలని కోరారు.

తొలి సంఘటన తర్వాత హాస్టలులో గలాభా ప్రారంభమై, శ్రీ రవీంద్రరెడ్డి, శ్రీ జి. నారాయణ అనే విద్యార్థులు ఇద్దరు కత్తిపోట్లకు గురిఅయి, రాత్రి 9—30 గంటలకు గాంధి ఆసుపత్రిలో చేర్చబడ్డారు.

ఈ వార్త సాయంకాలం విన్న వెంటనే, శాసనమండలి సభ్యుడు శ్రీ జె. యజ్ఞనారాయణ, వైస్—ఛాన్సలర్ శ్రీ నరోత్తమరెడ్డి, ఆసుపత్రిలో శ్రీ ఇంద్రసేనరెడ్డిని పరామర్శించారు.

ఈ సంఘటనల తర్వాత, విశ్వవిద్యాలయ అధికారులు, రాత్రి పొద్దుపోయిన తర్వాత విశ్వవిద్యాలయ ఆవరణలోనిక్ష కాలేజీలను 17 వ తేదీనుంచి తిరిగి నోటీసు ఇచ్చేవరకు మూసివేస్తున్నట్టు ప్రకటించారు.

ఇంజనీరింగ్ (పగలు— పార్ట్ టైమ్) టెక్నాలజీకాలేజీలుకూడామూసివేయాలని ఉత్తర్వులు జరిగాయి.

హాస్టలులోని విద్యార్థులు వెంటనే కాళీ చేయాలనికోరి, వెంటనే హాస్టళ్లు మూసివేస్తున్నట్టు కూడా ప్రకటించారు.

బి. ఇ. ఫైనల్, మెకానికల్ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 19 నుంచి ప్రారంభం కావలసిన వానిని వాయిదా వేశారు. బి. ఎస్. సి. పార్ట్ రెండు పరీక్షలు ప్రస్తుతం కాంపస్ కాలేజీలలో జరుగుతున్నవని, ఇతర కేంద్రాలకు వటర్పుచేశారు.

ఈ సంఘటనల తర్వాత, పోలీసులు గట్టి గస్తీ ఏర్పాట్లు చేశారు. సాయుధ దళాన్ని విశ్వవిద్యాలయ ఆవరణలో పుంచారు. ముందు జాగ్రత్తకోసం రాత్రిపగలు పోలీసు గస్తీ ఏర్పాట్లు జరిగాయి.

### ఒక విద్యార్థి అరెస్టు

నిన్నటి కత్తిపోట్లు సంఘటన సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ సేన్‌గుప్తా అనే విద్యార్థిని నేడు పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

శ్రీ గుప్తా, అఖిలభారత విద్యార్థి పరిషత్ వారితో తలపడిన తీవ్రవాద వర్గానికి చెందినట్లు చెప్పబడుతున్నది.

## కర్ణాటకలో ప్రశాంతత: హుబ్లీ-ధార్వార్‌లలో కర్ఫ్యూ రద్దు

బెంగుళూరు, డిసెంబరు 16 : గత పది రోజులుగా మహారాష్ట్రులకు వ్యతిరేకంగా వివిధ పట్టణాలలో దౌర్జన్య పూరితమైన సంఘటనలు సంభవించిన దరిమిలా, కర్ణాటక రాష్ట్రమంతటా నేడు పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని ఇక్కడ పోలీసుప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం తెల్పుతోంది.

హుబ్లీ—ధార్వార్ పట్టణాలలో గత రెండు రోజులుగా రాత్రి పూట విధిస్తున్నకర్ఫ్యూను ఈ ఉదయం 6 గంటలకు తొలగించారు. ఆ పట్టణాలలో ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మామూలు స్థాయికి వచ్చింది.

గత రెండు రోజులలో చెదురుబదురుగా రాళ్లు రువ్వబడిన సంఘటనల అనంతరం బెంగుళూరు పట్టణంలో కూడా పరిస్థితి ఇప్పుడు మామూలుగా ఉన్నది.

నిషేధాజ్ఞలను ధిక్కరించి ఆకాశవాణి కేంద్రంనుంచి ముందు ధారణ జరిపిన అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ సంపంగిరామయ్య సహా 32 మంది ఆపార్టీ కార్యకర్తలను పోలీసులు నేడు నిర్బంధించారు. మహారాష్ట్రంలో కన్నడిగులపై ఆమానుష కృత్యాలు జరిగాయని ఆలోపిస్తూ అందుకు నిరసనగా శ్రీ రామధుళు ప్రభృతులు ధారణ జరిపారు.

అంతకు పూర్వం వారు మహారాష్ట్ర వ్యతిరేక నినాదాలుచేస్తూ వూరేగింపుగా వచ్చారు. అవాంచనీయ సంఘటనలు మాత్రం సంభవించలేదు.

### బెల్గాం జిల్లా అధికారుల వక్కటన

ప్రస్తుత ఆందోళన సందర్భంగా మహారాష్ట్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతాలలో వివస్త్రలైన స్త్రీలు ఎవరూ కనిపించలేదని బెల్గాం జిల్లా అధికారులు గత రాత్రి ప్రభుత్వానికి తెల్పారు.

మహారాష్ట్రలోని ప్రజలు 50 మంది స్త్రీలను వివస్త్రలనుచేసి, కర్ణాటకు తరిమివేశారని వెలువడిన వార్తలు ఎంతవరకునిజమో తెలుసుకొనవలసిందని రాష్ట్ర ప్రభుత్వం బెల్గాం జిల్లా అధికారులను ఆదేశించింది.

పేదరికం మూలంగా చిరిగిన వస్త్రాలు ధరించిన స్త్రీలకు ఉచితంగా చీరెలు పంచి

(మిగతా 3 వ పేజీలో)

### ముజిబుర్ రహ్మాన్ కుమారునిపై కాల్పులు

ఢాకా, డిసెంబర్ 16 :: బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజిబుర్‌రెహ్మాన్ పెద్దకుమారుడు షేక్ కమల్ నేటి తెల్లవారుఝామున నగర నడిబొడ్డున గల బంగ్లాదేశ్ బ్యాంకు ముందు తుపాకీ కాల్పులకు గురిఅయి గాయపడ్డారు.

ఆయనను వెంటనే ఢాకా వైద్య కళాశాల ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ ఆయనకు శస్త్ర చికిత్స చేశారు. ఆయనకు ప్రమాదం లేదని ఆసుపత్రివర్గాలవారు చెప్పారు.

షేక్‌కమల్ జీపులో వెడుతూ నగరంలో స్వాతంత్ర్య దినోత్సవాలను తిలకిస్తూ వుండగా, ఆయనపై ఎవరో తుపాకీతో కాల్పులు జరిపారు.

బంగ్లాదేశ్ హోం మంత్రిని శ్రీ అబ్దుల్ మాలిక్ ఉకిల్‌ను ఈ విషయమై పి. టి. ఐ. విలేఖరి సంప్రదించగా, ఎవరో మరొక వ్యక్తి అనుకుని పొరపాటుగా ఇతనిపై కాల్పులు జరిగినట్లు చెప్పారు.

గస్తీలో ఉన్న పోలీసు అనుమానితుడు అనుకొని పొరపాటుపడి కాల్పులు జరపగా, శ్రీ కమల్ ఆ కాల్పులలో గాయపడినట్లు దిర్యాప్తువల్ల తెలిసిందని శ్రీ ఉకిల్ చెప్పారు.

ప్రధానమంత్రి ఆసుపత్రికి వెళ్లి తన కుమారుని చూశారు.

ఈ సంఘటన జరిగాక వెంటనే నగరంలోను, పరిసరాలలోను గట్టి భద్రతా ఏర్పాట్లుచేశారు. పోలీసులను గస్తీ పెట్టారు.

దిర్యాద్ది నాయకుడయిన షేక్ కమల్ స్వాతంత్ర్య యోధుడు. విమోచన యుద్ధ కాలంలో ఆయన బంగ్లాదేశ్ సేనల అధినాయకుడ్ జనరల్ ఉస్మానీకి అంగరక్షకునిగా పనిచేశారు.




అఖిల భారత స్థాయిలో... అత్యుత్తమ నటి ఆ వార్డు అందుకుంటున్న... మా అభిమానవంతులు కాయకి ఊర్వశి ఊర్వశి శారదకు ఇవే మా అభినందనలు...!
శ్రీరామకృష్ణా ఫిలింస్ యూనిట్
SRI RAMAKRISHNA FILMS




## మారుమూల గ్రామాలకు కూడా రస్తాల విస్తరణకు చర్యలు : పి. డబ్ల్యు. డి. సిబ్బందికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 16 : "ఇంజనీర్కు, పి. డబ్ల్యు. డి. సిబ్బంది చిత్తశుద్ధితోను కర్తవ్యాన్ని ఉత్సాహంగా నిర్వర్తించిన వారికి ప్రభుత్వం మంచి ప్రోత్సాహాన్ని ఇస్తుంది. హెచ్చు వయస్సు, అనుభవం లేకపోయినా ఉద్యోగులు చూపే చొరవ, దక్షత పైన వారికి ఉద్యోగాభివృద్ధులు లభింపగలవు. నరైన అంచనాలువేసి, తక్కువ వ్యయంతో హెచ్చు ప్రయోజనాలు లభించేట్లుగా మారుమూల గ్రామాలకు కూడా రస్తాలు ఏర్పరచవలసిందిగా నేను కోరుతున్నాను. అని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇవాళఉదయం జలౌకీ హాలులో రస్తాలు, భవనాల సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ హితవిచ్చారు.

ఆర్థికమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఈ సదస్సుకు అధ్యక్షతవహించారు.

ఇంజనీర్లద్వారా విరాళాలు సేకరించే పద్ధతిని తాము చేయబోమని, పాత పద్ధతులను మార్చి కొత్త ఉత్సాహంతో పని చేయాలని శ్రీ వెంగళరావు ఉద్బోధించారు.

పదిమంది చెడ్డవాళ్లు వున్నా, అందరికీ అప్రతిష్ట వస్తుంది కనుక అందరూ సత్ప్రవర్తనపరులై మెలగాలని ఆయన చెప్పారు.

శ్రీ వెంగళరావు తమ ప్రసంగంలో ఇలా అన్నారు : "ముఖ్యమంత్రిగా నేను ఈ తొలి సదస్సును ప్రారంభోత్సవం చేస్తున్నందుకు సంతోషంగావుంది. రాష్ట్రం సర్వతోముఖంగా అభ్యుదయం పొందాలంటే మారుమూల గ్రామాలకు కూడా రస్తాలు ఏర్పడాలి. ఎప్పుడైనా ఖర్చు కోత పడితే ముందు మీ శాఖ మీదే పడుతుంది. రస్తాల విషయంలో హర్యానా చాలా అభివృద్ధి సాధించింది. మనకు పథకాలు లేకపోలేదు కాని పని జరగవలసినంతగా జరగలేదు. ఏ రాష్ట్రమైనా బాగా అభివృద్ధి సాధించాలంటే ఆ రాష్ట్రంలో రవాణా సౌకర్యాలు బాగావుండాలి. అందువల్ల రహదారులపరిస్థితి మెరుగైన శ్రద్ధ వహించాలి. మీరు ఉజ్జయంగా ప్రేమతో పూర్వకంగా పనిచేస్తే మంచి పేరు వస్తుంది. దేవుడు వరమిచ్చినా, పూజారి వరమివ్వలేదు అనే మాట రాకూడదు. రోడ్లు హెచ్చుచేయమని మీకు మా ప్రభుత్వం నుంచి ఎవ్వరూ ఒత్తిడిచేయరు. (హర్షధ్వనాలు) విరాళాలు వసూలుచేయమని కూడా అడగబోము (మళ్లీ హర్షధ్వనాలు) నేను మనస్సు మార్చి మాట్లాడుతున్నా. [illegible] పథకాలు [illegible] తయారు చేసుకొని బాగా ముందుకు పోవడంలో మీ తోడ్పాటు ఉండగలదని ఆశిస్తున్నాను.

ఆర్థిక మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రి ఇంజనీర్లకు చేసిన విజ్ఞప్తిని బలపరుస్తూ ప్రభుత్వం ఆర్థిక వనరులు పెంచే ఏర్పాటు చేయబోతున్నందువల్ల రస్తాల, భవనాల శాఖకు హెచ్చు కేటాయింపులు రాగలవని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వంవారు కూడా హెచ్చు ద్రవ్యాన్ని కేటాయించేట్లు ముఖ్యమంత్రి సాధించుకు రాగలరన్న విశ్వాసాన్ని వెల్లడించారు.

చీఫ్ ఇంజనీరు శ్రీ టి. అచ్యుతరామయ్య మాట్లాడుతూ 4 పథకాలకో 25 కోట్ల రూపాయలు రస్తాలపై ఖర్చు చేయదలచామని వచ్చే ఏడాది 9 కోట్ల రూపాయలైనా అవసరమని చెప్పారు.

5 వ పథకాలకో 55 కోట్ల రూపాయలు అవసరమై వుండగా 25 కోట్ల రూపాయలు కేటాయించడం శోచనీయమన్నారు.

చీఫ్ ఇంజనీరు శ్రీ కె. కృష్ణమోహనరావు మాట్లాడుతూ రైల్వేబోర్డు మాదిరిగాలోడ్డు బోర్డుకూడా రావాలని అప్పుడే గ్రామాలకు రస్తాలు పడగలవని చెప్పారు. మనదేశంలో రస్తాలు అధ్వాన్నంగా ఉన్నాయని వాటిని బాగు చేయాలంటే ద్రవ్యం [illegible] చక తప్పదని చెప్పారు. భవనాల విషయంలో కూడా వ్యర్థమైన ప్రభుత్వ ఖర్చులు తగ్గించుకొని ఇంకా హెచ్చు ద్రవ్యాన్ని కేటాయించవలసిందన్నారు.

## దేవాలయాల ఆస్తుల సద్వినియోగానికి కృషి —ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 16 : ప్రజల పాపభీతి, దైవభక్తి, దేశాభిమానంకలిగి ప్రవర్తించేట్టు జగదాంబ ఆశీర్వదించి దయ చూపాలనీ అమ్మవారికి లూ ప్రార్థన చేసుకొన్నాను. దేవుళ్ళఆస్తులు దుర్వినియోగం కాకుండా, సద్వినియోగం అయ్యేట్టు మేము చూడగలము. మీకు కూడా అందుకు సహకరించాలని విన్నవిస్తున్నాను అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ఇక్కడ సికింద్రాబాద్‌లో, పునరుద్ధరింపబడిన పెద్దాంబ దేవాలయ ప్రతిష్ట ఉత్సవంలో పాల్గొంటూ చెప్పారు.

సభకి విద్యుత్ శాఖామంత్రి శ్రీ గెడ్డం రాజారామ్ అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి సికింద్రాబాద్‌లో పెద్దాంబ గుడిలో శ్రీ విశ్వేశ్వర, శ్రీ కుమారస్వామి, పెద్దాంబ విగ్రహాల ప్రతిష్ట జరుపు సందర్భంలో, ఆయన ఆలయ సమీపంలోకి చేరగనే, వేదపండితులు స్వస్తి వాచకాలతో పూర్ణకుంభంతో స్వాగత మిచ్చారు. నాగస్వర విద్వాంసులు మంగళతూర్య నాదములు చేశారు.

శ్రీ శివంపేట విశ్వనాథశాస్త్రి పన్నాల పఠనం సమర్పిస్తూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పరాక్రమంలో విక్రమార్కుడంతవారనీ, ధర్మ ప్రబోధం, దుష్టశిక్షణ, శిష్టరక్షణ వారి కర్తవ్యం రావాలనీ శౌర్య, ధైర్య, పరాక్రమములో, వెలమవారిది పెట్టింది పేరనీ చెప్పారు.

శ్రీ బాలగాడ్ శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రిగా ప్రజా ప్రభుత్వం ఏర్పడినందుకు తమ హర్షాన్ని వెలిబుచ్చుతూ స్వాగతం చెప్పారు.

శ్రీ పూసెట్టి రామారావు పుష్పగుచ్ఛాలను సమర్పించారు. దేవాదాయ సంఘ సభ్యులు ముఖ్య మంత్రికి పరిచయం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, మంత్రి శ్రీ జి. రాజారాం, కేంద్రఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి దేవాలయంలోకి వెళ్ళి పూజలు జరిపించారు.

శ్రీ వెంగళరావు దేవాలయ ఉద్ధరణపూర్తి అయి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనటానికి, తమకి ఎంతో సంతోషం కలిగిందన్నారు. ఉద్ధరణ కార్యక్రమానికి తోడ్పడ్డ శ్రీ రామారావు ప్రభృతులకు ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి వంటి దేవాలయం ప్రమేయంలోనే లేదనీ, శ్రీశైలం, సింహాచలం, అన్నవరం, భద్రాచలం, యాదగిరి గుట్ట వంటి దేవాలయాలు క్రమంగా దిన దినాభివృద్ధి చెందుతున్నాయన్నారు.

ధర్మ ప్రబోధానికీ, ధర్మ పరిపాలనకీ తాము తోడ్పడగలమనీ, దేవాలయాల నిధులు సక్రమంగా వినియోగం అయేట్టు చూస్తామనీ చెప్పారు. కాలం అతి క్లిష్టంగావుందనీ, ధరలు పెరిగి బీదలుసాదలు, మధ్య తరగతి ప్రజల జీవనం కష్ట భూజనమయినదనీ, ప్రజల సహకారంతో, వీటన్నిటినీ క్రమంగా సరిక్ష కరించు కోవాలని ఆయన చెప్పారు. ఇంటునగరాల అభివృద్ధికంటు తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకోగలమని ఆయన తెలియజేశారు.

మంత్రి శ్రీ గెడ్డం రాజారాం, మతం అనేది ప్రజలకి సరైన దారిలో కట్టుబాటుతో నడిపించగలదనీ, మానవులను ఆత్మ ఉద్ధరణకు, దేశ ఉద్ధరణకు లోపరిచి లోక ఉపకారాన్ని చేయగలదని చెప్పారు.

శ్రీ నాగం కృష్ణ అభినందనలు తెలిపారు.

### ఆంధ్రోద్యమంలో విద్యార్థులపై పెట్టిన కేసుల రద్దు

ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, డిశంబరు 16 : హత్యా నేరాలతో సంబంధం కలవారు తప్ప, ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో సంబంధం గల మిగతా విద్యార్థులు, యువకులందరిపై గల కేసులన్నీ ఉపసంహరింపబడగలవని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు హామీ యిచ్చినట్లు శాసనమండలిలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ బి. కృష్ణమోహనరావు నేడిక్కడ చెప్పారు. ఈ విషయమై డిశంబరు 29న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం గైకొనబడగలదని కూడా ముఖ్యమంత్రి చెప్పారని శ్రీ కృష్ణమోహన్ అన్నారు.

శ్రీ కృష్ణమోహన్ నేడు తూర్పు గోదావరి జిల్లా ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. చారి, కాకాని బ్రిగేడ్ అధ్యక్షుడు శ్రీ జి. వెంకటరావు, యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ బి. వెంకటేశ్వరరావు తో కలిసి వెళ్లి ముఖ్యమంత్రిని కలుసుకొన్నారు.

## ఆకాశవాణికి ఇతోధికంగా స్వయం ప్రతిపత్తి : సమాచార ప్రచార మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 16 : ఆకాశవాణి (ఆలిండియా రేడియో)కి, ఇప్పటికంటే హెచ్చు స్వయం ప్రతిపత్తి వచ్చే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని సమాచారప్రసార శాఖ సహాయ మంత్రి శ్రీ జి. కె. గుజ్రాల్ నేడు తెలియజేశారు.

ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ, రెలివిజన్‌కి తేలే వ్యవస్థ ఏర్పడగలదనీ, వచ్చే వాళ్ళ నెలల్లో అది ఏర్పాటు కాగలదనీ ఆయన తెలిపారు. అయితే ఇప్పుడు ఆకాశవాణికి హెచ్చు స్వయం ప్రతిపత్తి కంటే రెలివిజన్ వ్యవస్థకి ఇంకా హెచ్చు స్వయం నిర్వహణ అధికారం, స్వయం ప్రతిపత్తి వుంటుందని చెప్పారు. రాజస్థాన్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలకు, ఉపగ్రహం ద్వారా అందించడంకే రెలివిజన్ ప్రసారాలు నడపాలని ఖర్చుపెట్టి ఆలోచన లేదని మరొక్కసారి గుజ్రాల్ తెలిపారు.

### ఢిల్లీలో రైలు సర్వీసులకు ఆటంకం : లోకోసిబ్బంది ఆకస్మిక సమ్మె

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : ఎటువంటి హెచ్చరిక లేకుండా, ఉత్తర రైల్వేలోని లోకోసిబ్బందిలో ఒక వర్గం, ఎట్టి ప్రలోభపణ, కన్వీంపు లేకుండానే, ఆకస్మికంగా సమ్మెకు దిగటంతో, నిన్న సాయంకాలం నుంచి ఢిల్లీ, న్యూఢిల్లీ స్టేషన్‌లలో, రైలు సర్వీస్‌లకి కొంత అంతరాయం కలిగింది.

ఈ సమ్మెవల్ల ముఖ్యంగా షంటింగ్ ఇంజన్లు అందుబాటులోకి రావటానికి ఆటంకం కలిగింది, అని రైల్వేబోర్డు ప్రతినిధి ఒకరు చెప్పారు.

అయితే ఏదో విధంగా, మెయిల్ ఎక్స్‌ప్రెస్, పసింజరు ఖండ్లు అప్పటికీ ఆ రెండు స్టేషనులమంటే నడపటం జరిగింది. లిమిటెడ్ మెయిల్ బోధ్‌పూర్ మెయిల్ మాత్రం నడపటం నిలుపదలేదు.

## కార్మికులతో సత్సంబంధాల ఆవశ్యకత : రాష్ట్ర కార్మిక మంత్రులకు రఘువాధరెడ్డి సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 16: కార్మికులకు మేనేజిమెంటుకు మధ్య మంచి సహకారం సృజనాత్మకమైన సంబంధాలు ఉండటంపై ప్రణాళిక లక్ష్యాలు నెరవేరడం ఆధారపడి ఉంటుందని కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘువాధరెడ్డి నేడు ఇక్కడ అన్నారు.

ఈ ఏడాది ఇంతవరకు కనిపిస్తున్న దోరణినిబట్టి అలాంటి సంబంధాలు ఏర్పడే అవకాశాలు ఉజ్వలంగా కనిపిస్తున్నప్పటికీ బేధర్వాగా ఉండే వీలు లేదని ఆయన రాష్ట్రాల కార్మిక మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ తెల్పారు.

1972 లో సమ్మెలు, లాకౌట్లు మూలంగా 2 కోట్ల 5 లక్షల పని రోజులు నష్టం కాగా, 1973 నంవత్సరం మొదటి ఎనిమిది మాసాలలో 112 లక్షల పని రోజులు మాత్రమే నష్టమయ్యాయని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

ఈ దోరణియే కొనసాగితే 1973 లో నష్టమయ్యే పని రోజుల సంఖ్య కోటి 70 లక్షలకు మించదని ఆయన అన్నారు. విద్యుచ్ఛక్తి, కోత, ముడి సరుకులు, నిత్యావసర సరుకుల కొరత, ధరల పెరుగుదల వల్ల ఇబ్బందులు మూలంగా ఆర్థిక వ్యవస్థకు కలిగిన తీవ్రమైన పత్తిడి దుష్ప్రభావ ఇది ప్రోత్సాహకరమైన విషయమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వ రంగంలో పరిస్థితి మరింత ఆశాజనకంగా ఉన్నదన్నారు. వస్త్రుల తయారీకి సంబంధించినంతవరకు 1971లో ప్రైవేట్ రంగంలో ఒక్కొక్క కార్మికునకు 2.92 పని రోజులు నష్టం కాగా ప్రభుత్వ రంగంలో 0.29 పని రోజులు మాత్రమే నష్టమయ్యాయని శ్రీ రఘువాధరెడ్డి అన్నారు. దీనిని బట్టి ప్రభుత్వ రంగంలో కార్మికులు బాధ్యతాయుతమైన వైఖరిని అవలంబిస్తున్నారని తమకు అనిపిస్తున్నదని చెప్పారు.

దోరణి, ఉత్పత్తి విషయాలలో ప్రభుత్వ రంగం లక్ష్యాలను రూపొందించడంలో కార్మిక సంఘాలు అర్థవంతమైన పాత్ర నిర్వహించవలసి ఉన్నదని చెబుతూ, ఈ సంవత్సరంలో ప్రత్యేకమైన శ్రద్ధ చూపవలసిందని కార్మికమంత్రులకు శ్రీ రఘువాధరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఎట్టి పరిస్థితులలోనూ ఉత్పత్తి దెబ్బతినకుండా ఉండేందుకు కార్మికశాఖలు ప్రత్యేకమైన శ్రద్ధ చూపి, అందుకు తగు మార్గాలను రూపొందించాలని ఆయన హితవు చెప్పారు.

———:o:———

### ఆర్థిక, ప్రణాళికల శాఖ కార్యదర్శిగా బి.పి.ఆర్. విఠల్ నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 16 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక, ప్రణాళిక శాఖల కార్యదర్శిగా శ్రీ బి. పి. ఆర్. విఠల్‌ను నియమిస్తారని తెలుస్తోంది.

ఇంతవరకు చాలా కాలంగా ఆర్థిక శాఖ కార్యదర్శిగా పనిచేసిన శ్రీ ఎన్. రమేశ్ విద్యాశాఖ కార్యదర్శిగా నియమింపబడుతున్నారు.

యిది సచివాలయంలో జరుగుతున్న రెండవ పెద్ద మార్పు.

శ్రీ విఠల్ ప్రణాళిక శాఖలో చాలా కాలంగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక ప్రగతి వారికి పొద్దగ్గరం. రాష్ట్ర ఆర్థికస్థితిని మెరుగుపరచడానికి ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి ఈ మార్పును తీసుకున్నారు.

శ్రీ రాఘవేంద్ర బిల్డింగ్ & మెటీరియల్ కంపెనీ
కందులవారివీధి. శివాలయంవద్ద [illegible]
గమనిక :- మా వద్ద బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వారికి, బిల్డింగ్ కంట్రాక్టర్లకు, ఐరన్ & హార్డ్‌వేర్ మర్చంట్స్‌కు, ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంటు వారికి వారికి సరిపడు బోల్టు, నట్టు మరమేకులు, వడ్డెలు, గడియలు, హింగీలు, అల్యూమినియం బోడింగ్ సామానులు ఇంకా అనేక రకముల హార్డ్‌వేర్ సామానులు సరసమైన ధరలకు హోల్‌సేల్ & రిటైల్‌గా లభించును."
మనేజింగ్ పార్టనర్ కందగిరి శేషయ్య
ఫోన్ నెం. 75052 (షాపు & నివాసము)

కోరుకొండ సైనిక స్కూలు ప్రవేశ పరీక్షలు
1974 ఫిబ్రవరి 16, 17 తేదీలలో
దీపముండగనె ఇల్లు చక్కదిద్దుకొనుము
విజయమునకు మారుపేరు
నేతాజీ ట్యూటోరియల్ కాలేజి
కొరిటిపాడు రోడ్డు — గుంటూరు-2.
* 1 వ తరగతి నుండి మెట్రిక్, ఇంటర్ వరకు
* 1 నం. మొదలుకు రెండు తరగతులు
* డిసెంబరు మాసములో ప్రవేశములు
* ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగత శ్రద్ధ. * హాస్టలు వసతి
మా కృషికి నిదర్శనం—మా కాలేజి కోరుకొండ పరీక్షా ఫలితాలు
1971 మార్కుల శాతము; 1972-67%; 1973-90%
1973 మెరిట్‌లో కూడ యివ్వబడ్డారు
1. యస్.నరేంద్రరెడ్డి—ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లా నెంబరు 587 మహబూబాబాద్, వరంగల్ జిల్లా ఎం. మోహనరావు (412) 5 వరాంకు. దుద్దుకూరు, ప్రకాశం జిల్లా. 3. ఆ.పిరాన్‌రెడ్డి (637) 6 వరాంకు పెదవడ్లపూడి, గుంటూరుజిల్లా. 4 పం.సుబ్బారావు (వ నం. 430— రాంకు 18) 5 కె.విజయకుమార్ (409-19) పిరాల 6. ఉ.శ్రీనివాసరెడ్డి (144-20 రాష్ట్రం వూడి. 7. ఉ.వెంకటేశ్వరరావు (129—30) నాగాయలంక 8 ఎస్.కనకంబర్ (47—41) గుంటూరు 9. కె.రవికాంత్ (137-44) గుంటూరు. 10 కె.మధుసూదనరెడ్డి (407—48) పిరాల 11 ఎ. సుబ్బారావు (141-52) గోపాలపురం. 12 ఎస్.ఎస్. ఆర్. అంజనేయులు (128—53) పామర్రు. 13. కె.గణేశ్వరరావు (91—56) పెదపాళ్ళ, తూర్పు గోదావరి జిల్లా. 14 కె.నివాసరావు (133—53) కొరిటిపాడు గుంటూరు. 15 ఎ. ప్రసాద్ (416—68) అత్తలూరు. శ్రీ రామ కృష్ణ మోహనరావు, ఒంగోలు 16 ఎ. రామమోహన రావు (82—75) అరుంబల్ పేట 17. బి.మదేష్‌బాబు (413—77) తూడుమూడి 18. ఎ.వెంకటేశ్వరరావు (130—88) ఆనపర్రు. 19. ఎ. బాలసుందర (108—94) మంగళగిరి 20. టి. ఉమామహేశ్వరరావు (406—97) తూడుమూడి. 21. కె. అజయబాబు. 22 ఎల్. నరేష్. 23. ఆర్. శివకుమార్. 24. ఎస్. ధనంజయరావు. 25. ఎ. శ్రీనివాసరావు. 26. ఎస్. శ్రీనివాసరావు. 27. కటూరి ఆంజనేయులు. 28. ఎం. చంద్రశేఖర్. 29. ఎ. నరసింహారావు. 30 జి. రామకృష్ణ. 31. ఎం. కోటేశ్వర ప్రసాద్. మెరిట్ లిస్టు నెంబర్లు 21, 22 జూన్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రకటనలో చూడవచ్చు.
వివరములకు
పామర్రు లక్ష్మీపతి శివయ్య, B.A.

## అగ్రికల్చరల్ మార్కెటు కమిటి, కడప

### ప్రకటన

ఇందుమూలముగా, కడప వ్యాపారస్తులకు, కమీషనుదారులకు మరియు రైతులకు, తెలియజేయుడమేమనగా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయోత్పత్తులు, మరియు పశుగణ, మార్కెట్ల, చట్టము: 1966 సెంక్షన్ 4(3)ననుసరించి, కడప మార్కెట్ కమిటివారిచే వ్యవసాయ పంటల ప్రాథమిక, క్రయ, విక్రయములకు, దేవునికడపరోడ్డులో నుండు, మార్కెటు యార్డుమ 26—12—73వ తేది నుండి ప్రారంభించబడువారు.

కావున రైతులు, ముఖ్యముగా, వేరుశనగ కాయలు, పసుపు, ఎర్రగడ్డలు, వడ్లు వండించు రైతులు తమ పరుకును పై మార్కెటుయార్డునకు తీసికొని వచ్చి విక్రయమైన, తూకములు మరియు విక్రయమైన ధరలను పొందగోరు కున్నారు.

ముఖ్యముగా, వ్యాపారస్తులు, తమ మండీలకు లేక మిషనులకు గాని వచ్చిన పై సదుపాయంగల పరుకులను మార్కెట్టు యార్డునకు తెచ్చి వ్యాపారమును, చేసుకోవలయును. యార్డు నియమం— సెక్షన్ 7 (6) ప్రకారము. అమ్మకములు, కొనుగోళ్ళు జరుపరాదనియు, అట్లు జరిపిన ఎడల సెక్షన్ 23 (1) ప్రకారము తగిన శిక్ష తీసికొనబడునని తెలియచేయుడమైనది—

కె. నాగాచుల రెడ్డి,
చైర్మన్,
అగ్రికల్చరల్ మార్కెటు కమిటి, కడప.

## ప్రకటన

ఇందుమూలముగా చిత్తూరు జిల్లా వంద్రగిరి తాలూకా తిరుపతి టవున్ పెద్దకాపు వీధి నెం. 148 రు.లో యుండు పై. వి. చలపతి రెడ్డి జనరువరుమ జిల్లా తాడిపత్రి తాలూకా లోగడముద్రము గ్రామము కొరుమ్మపైన జూలూరుపెడ్డి వుల రెడ్డి కుమారుడు యస్. పి. పి. చలమారెడ్డి తెలియపరచడ మేమనగా —

నీవు నా పేరుపైకి 23—5—72 తేది వ్రాయించి యిచ్చియుండు అగ్రిమెంటు షరతుల మేరకు నీవు అర్థభాగస్థుడుగా యుండు నిమిత్తము చిత్తూరు జిల్లా, కలెక్టరు వద్దనుండి అనుంతలా సిల్కర్ పేలస్ కట్టుటకు పుత్రరువు అడిగిన 45 రోజులలో డబ్బు అర్పుపెట్టుటకు అడ్డుదగ్గ వున్నావు. పై షరతుల మేరకు నేను నీ వద్దనుండి ఎలాటి ప్రతిఫలము పొందకనే 14—2—72 తేదీన నాకు నా తండ్రిద్వారా అబ్బిన ఒక ఎకరం భూమిలో 0.50 సెంట్లు నీకు విక్రయపత్రము వ్రాసి ఇచ్చియున్నాను. ఎలాగ రుణాల్లో కలెక్టరువారు ఉత్తరువు నిరాకరించిన విషయము నీకు నా తండ్రి మరి మన యొక్క మిత్రులు శ్రీ పి. జనార్దనరావు గారి ద్వారా తాడిపత్రిలో నేరులో 9—5—73 తేదీన నీకు తెలియపరచి గుర్తుమెంటుకు అనీల తేది 26—9—73 తేది నినిమాపోలు కట్టుటకు ఉత్తరువుపొంది విషయం నీకు రిజిష్టరు పోస్టు ద్వారాయున్ను, మూడు సర్టిఫికేట్లు లోక్ పోస్టుల ద్వారాయున్ను తెలియపరచినాను. తిరిగి రుజాలు పోనకు వచ్చినందుచే ఈ ప్రకటన ద్వారా విరుగపరచడమునకు హేతువైనది. మరియొక్క అగ్రిమెంటు షరతులమేరకు నీవునన్ను వారి కలసి సిల్కర్ పేలస్ (సినిమా కొరకు కట్టుటకు తోడ్పడము కలిగించుకొనుటకు గాను నేను పెట్టియుండు బర్రులు అడ్డమ కూడా అవ్వవలయునని కోరుచున్నాను. అట్లు నీవు వ్రాసి ఇచ్చియుండు అగ్రిమెంటు షరతుల మేరకు ఈయొక్క ప్రకటన తేది మొదలు 45 రోజుల లోపుగా అగ్రిమెంటు షరతులు పూర్తి కావించవలయును. పై అగ్రిమెంటు షరతుల మేరకు నీవు తప్పినంతట నేను యిష్టానుసారముగా ఇతరులను భాగస్వామిగా చేర్చుకొని, పని పూర్తి చేయించుకొనుటకు నాకు సర్వహక్కులు కలిగియున్నదని ఈ ప్రకటన మూలముగా తెలియపరచడమైనది. తదుపరి నీవు కట్టబోవు సినిమా హాలులో ఎలాటి సంబంధంలేదు. మరియు ఇందులకు నాకు కలిగిన నష్టమునకు నీవు బాధ్యుడవుచున్నావు. అందు విషయమై పిర్యాదులాయిదుగా వ్యవహరించి తీసుకొనుచున్నానియు ఖుందుమూలముగా తెలుపడమైనది.

సం) పై. వి. చలపతిరెడ్డి.

## హిందూమహాసముద్రంలో నౌకా బలగాలు : భారత్ అప్రమత్త

పనాజి, డిశంబరు 16 : హిందూమహాసముద్రంలో నౌకా బలగాల కార్యకలాపాలు బాగా పెరిగినట్లు భారత ప్రభుత్వానికి పూర్తిగా తెలుసునని, భారత నౌకాదళం తన ఉనికి యితరులకు తెలిసేట్లు చేస్తున్నదని నౌకాదళం ప్రధానాధికారి అడ్మిరల్ సూక్లీ నిన్న యిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు.

విదేశీ మారకం వనరులు తగ్గకుండా పుండేందుకుగాను భారత నౌకాదళం విస్తరణ దేశీయంగానే జరగాలని ఆయన మరొక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. యుద్ధ నౌకలు నిర్మించేశక్తి భారతీకు కలదని, 'నీలగిరి'వాక నిపుణుల ప్రస్తుతిని అందుకున్నదని ఆయన తెలిపారు.

## అక్రమ ప్రవేశాలు కనుగొనే యంత్రం

న్యూఢిల్లీ, డిశంబరు 16 : అక్రమ ప్రవేశం జరిగినప్పుడు అలారం మోగడం ద్వారా అవిషయం తెలియజేసే ఒకయంత్రాన్ని హైదరాబాద్‌లోని డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్‌పరిశోధనాలయం రూపొందించింది. ఇది సొరంగ అవసరాలకు కూడా ఉపయోగపడుతుంది.

దీని బరువు 3.5 కిలోలు ఉంటుంది. రక్షణ సమకూర్చవలసిన ప్రాంతంలో నాలుగు బోల్టులనుంచి కంటికి కనిపించని తీగలనాకిలకు ఈ యంత్రానికి కలపబడుతాయి. ఎవరైనా వ్యక్తిగాని వాహనంగాని జంతువుగాని అతిగను దాటితే విన్న కంట్రోలు పెట్టెలో అలారం మోగి అక్రమప్రవేశం జరిగినప్పుడు చోటు చూపులో దీపం వెలుగుతుంది.

—:o:—

## పెట్రోలు వాడకం 25 శాతం తగ్గుదల

కలకత్తా, డిసెంబరు 16 : కలకత్తాసమీపాన్న ప్రాంతంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోలుబంకులకు లక్షోబరులతో పోలిస్తే నవంబరు మాసంలో 25 శాతం తగ్గినవని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

పైప్‌లీడ్ డీసెల్ ఆయిల్ అమ్మకాలు చెప్పుకోతగినంతగా పెరగలేదని కూడా ఆయన చెప్పారు.

బస్సులు, టాక్సీల సమ్మె మూలంగాను, తమ కమీషన్ పెంచాలని పెట్రోలు వర్తకులు జరుపుతున్న ఆందోళన మూలంగాను పెట్రోలు వాడకం తగ్గి ఉండవచ్చుననిఆయన వివరించారు.

## ప్రకటన

V. B. C. డిపాజిట్ స్కీంకూపరి నంబరు వెల పరిధాలు : 2047, 1435, 0943, 2354, 1493 ఇట్లు : విజయవాడ బాటరింగ్ కంపెనీ.

## వ్యాపారము

మా ప్రత్యామిగల కార్పెట్లు, బెడ్‌షీట్లు వగైరాలకు ఆర్డర్లు పొందుటకు కమీషన్‌పై ఏజంట్లు కావలెను. వివరములకు: Ahalya Textiles, Bhavani 638301

## బహిరంగ ప్రకటన

ఇందులకన యావన్మందికి తెలియజేయునది యేమనగా నెం. 166 పాత మార్కెట్టు వీధి, చిత్తూరు. ఆంధ్రప్రదేశ్ నందున్న దీనదయాల్ నాయుడు తన భార్యయు, మరియు నా కళ్ళయింటమ్మ అయిన శ్రీమతి దేవకాంతకు చట్టబద్ధముగా గల హక్కులకు భంగము కలిగించు విధముగా యెట్టి వర లేక స్థిర ఆస్తులను అన్యాక్రాంతము చేసిన యెడల అది చట్టబద్ధము గాదనియు, నా కళ్ళయింట శ్రీమతి దేవకాంత మరియు ఆమె సైనర్‌కుమారుని బద్ధులను చేయమని తెలియపర్చడమైనది.

పి. ఆర్. కృష్ణన్ అడ్వకేటు.

## భారత్, యుగోస్లావియా అధికారపార్టీల సయోధ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : భారత జాతీయ కాంగ్రెసు, యుగోస్లావియా అధికార పార్టీ అయిన సోషలిస్టు ఎలయన్స్‌లు తమ మధ్య సన్నిహిత సహకారం పెంపొందించుకోవాలని నిర్ణయించాయి.

పరస్పరం సంప్రతించుకుని ఈ రెండు పార్టీలు ఒక కార్యక్రమాన్ని రూపొందించుకుంటాయి. యువజన, ట్రేడ్ యూనియన్ నాయకులను పరస్పరం పంపుతారు.

పార్టీ సాహిత్యాన్ని పరస్పరం పంపుకుంటారు. రెండు పార్టీల నాయకుల పర్యటనలు జరుపుతారు. తరచుగా ఉభయపార్టీల నాయకులు కలుసుకుని చర్చలు జరుపుతారు.

యుగోస్లావియా సోషలిస్టు ఎలయన్స్ ప్రతినిధి వర్గం దాని అధ్యక్షుడైన శ్రీ వెల్కో మిలటోవిక్ నాయకత్వాన మన దేశంలో పారం రోజులపాటు పర్యటించింది.

వీరు కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్ శర్మతోను, ఇతర నాయకులతోను చర్చలు జరిపారు.

## వాల్డ్‌హీమ్ జెనీవా ప్రయాణం వాయిదా

న్యూయార్క్, డిసెంబరు 16 : పశ్చిమాసియాలో శాంతి మహాసభకు హాజరు కావడానికి సమితి ప్రధాన కార్యదర్శి కుర్ట్ వాల్డ్‌హీమ్ నిన్నటిరాత్రి ఇక్కడనుంచి జెనీవాకు బయలుదేరవలసివున్నది. కాని ఈ ప్రయాణాన్ని ఆయన వాయిదావేసుకున్నారు.

# భారత్ రక్షణకు గట్టి చర్యలు: జగ్‌జీవన్ రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : రక్షణ రంగంలో వస్తున్న పరిణామాలను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని మనదేశ భద్రతకు ముప్పు కలుగకుండా తగుచర్యలు తీసుకుంటుందని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనకున్న అర్థిక వనరులను దృష్టిలో పెట్టుకుని వీలైనంత హెచ్చుగా రక్షణ సన్నాహాలు చేస్తామని తెలిపారు.

పశ్చిమాసియా యుద్ధ ఘటితాలను భారత రక్షణ వ్యవస్థతో పోల్చి కొందరు సభ్యులు మంత్రి దృష్టికి తెచ్చారు.

చమురు కొరత దుష్ఫల భవిష్యత్తులో ఏదైనా సంఘర్షణవస్తే దానిపై వుండే ప్రభావాన్ని గురించి సభ్యులు ఆందోళన ప్రకటించారు.

భారత రక్షణ రంగంలో తీసుకుంటున్న చర్యల గురించి వివరించవలసిందిగా కొందరు సభ్యులు మంత్రిని కోరారు.

# సరిహద్దు వివాదం పై నిర్ణయం: ప్రధానికి వీరేంద్రపాటిల్ లేఖ

బెంగుళూరు, డిసెంబరు 16 : సరిహద్దు సమస్యపై మహారాష్ట్ర, కర్నాటకలో సాగుతున్న దుర్జన్య చర్యలను కర్నాటక సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ వీరేంద్రపాటిల్ నిన్న తీవ్రంగా ఖండించారు.

సరిహద్దు వివాదంపై నిర్ణయాన్నిప్రకటించవలసిందిగా కోరుతూ శ్రీ వీరేంద్ర పాటిల్ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధికి ఒకలేఖను వ్రాశారు. తన లేఖను ఎలాటి పక్షపాతం లేకుండా పరిశీలించవలసిందిగాను, ఒక నిర్ణయాన్ని తీసుకొని మహాజన్‌సంఘం నివేదికను అమోదిస్తూ పార్లమెంటు ప్రస్తుత సమావేశం ముగిసేలోగా, లేదా జనవరి 26 వ తేదీలోగా ప్రకటన చేయవలసిందిగా కూడా ఆయన ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించేందుకు వీలయినన్ని చర్యలు గైకొనవలసిందిగా మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాలకు ఆదేశించాలని కూడా ఆయన కోరారు.

ఇటీవల అల్లర్లకు గురియైనవారికి పూర్తి నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన సూచించారు. బెల్గాం పట్టణంలోను, ఇతర ప్రాంతాలలోను మరాఠీ ప్రజలను హింసిస్తున్నారన్న ఆరోపణలు నిరాధారమయినవని ఆయన అన్నారు. మహారాష్ట్రకు చెందిన వివిధ పార్టీల నాయకులు గత నాలుగు మాసాలుగా ఈ రాష్ట్రంలోకి వచ్చి ప్రజలను పురికొల్పి ఈ అల్లర్లను సృష్టించారనిఆయన ఆరోపించారు.

## నాయక్‌కు అరసు లేఖ

కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు నిన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నాయక్‌కు ఒకలేఖ వ్రాస్తూ, సరిహద్దు వివాదంపై హింసాదోరణిని విడనాడవలసిందిగా తాను చేసిన విజ్ఞప్తిని పోలిన విజ్ఞప్తిని మహారాష్ట్ర ప్రజలకు చేయవలసిందిగా కోరారు.

మహారాష్ట్రంలోని భాషా అల్ప సంఖ్యాక వర్గాల వారి ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కల్పించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కూడా ఆయన శ్రీ నాయక్‌కు అభ్యర్థించారు.

కర్నాటక మంత్రివర్గం నిన్న సాయంకాలం సమావేశమై ఆందోళన గురించి చర్చించింది.

కర్నాటక, మహారాష్ట్రాల మధ్య ముమ్మరంగా జరిగే లారీల రాకపోకలు ఆందోళనవలన బాగా తెబ్బతిన్నాయి.

# రాష్ట్ర పి. డబ్ల్యు. డి. సర్వీసుల విలీనీకరణ: సలహా సంఘానికి నివేదించాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్స్ శాఖలో సర్వీసుల విలీనీకరణ సమస్యను కేంద్ర సలహా సంఘానికి నివేదించాలని రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి, అనుభవజ్ఞుడయిన సీనియర్ అధికారి, కేంద్ర పబ్లిక్ సర్వీసు కమీషన్‌కు చెందిన సభ్యుడు ఈ ముగ్గురితో సలహా సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పార్లమెంటు సభ్యులు, ఒక శాసనసభ్యుడు నిన్న కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

లోక్‌సభ సభ్యులు శ్రీ కె. నారాయణరావు, శ్రీ బి. సత్యనారాయణ, శాసనసభ్యుడు శ్రీ వి. పాలవెల్లి ఇక్కడ ఒక ప్రకటన చేస్తూ పబ్లిక్‌వర్క్స్ శాఖకుచెందిన అధికారులసర్వీసుల విలీనీకరణకు సంబంధించి సూత్రాలను ఖరారు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను కేంద్ర సలహాసంఘానికి నివేదించాలని వ్యవహారం చాలా సున్నితమయిన ది కాబట్టి పై చర్య అవసరమని వారు దేశ వ్యవహారల సహాయమంత్రి శ్రీ రామ్‌నివాస్ మిర్ధాకు వ్రాసిన లేఖలో సూచించారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 16: ఇండియన్ ఎయిర్‌లైన్స్ చైర్మన్ ఎయిర్‌వైస్‌మార్షల్ శ్రీ పి. సి. లాల్‌కు విమాన సర్వీసుల ఇంజనీర్ల సంఘం ప్రతినిధులకు మధ్య నేడు అసమగ్రమైన సమాలోచనలు జరిగాయి. సోమవారం తిరిగి సాగుతాయి.

## రాజమండ్రిలో బియ్యానికి కటకట

రాజమండ్రి, డిసెంబరు 16: బియ్యం మిల్లులనుంచి డీలర్లకు సరఫరాలు సక్రమంగా అందనందువల్ల రాజమండ్రిలో బియ్యం పరిస్థితి రాను రాను క్షీణిస్తున్నదని తెలియవచ్చింది.

బియ్యం డీలర్లకు, వారికి నిబంధించిన శాఖలకు మధ్య బేధాభిప్రాయాలు వచ్చినందున డీలర్లు సరుకు తీసుకురావడానికి నిరుత్సాహపడుతున్నారని కూడ తెలుస్తున్నది.

మిల్లులనుంచి లారీల ద్వారా రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకుంటున్నందున కూడ పట్టణానికి బియ్యం రావడానికి ఆటంకం కలుగుతున్నది.

జిల్లా కలెక్టరు, డి. ఆర్. ఒ. లు మిల్లర్లు, డీలర్లు, ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, అవసరమైన చర్యలు తీసుకోకపోతే పట్టణ ప్రజలు బియ్యం దొరకక బాధ పడవలసివస్తుందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. ముతక బియ్యం కిలో రు. 1.50 కు అమ్ముతున్నారు. వేరి రకం బియ్యం రు. 1.70 కి అమ్ముతున్నారు. (స్వ.వి)

—:o:—

## శ్రీ తిమ్మారెడ్డి పర్యటన కార్యక్రమం

విజయవాడ, డిసెంబరు 16: ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమర యోధుల సంఘం అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి డిసెంబర్ 17 వ తేదీ ఉదయం ఒంగోలు జయరామ టాకీసులోను 18 మధ్యాహ్నం గుంటూరు కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ హాలులోను 19 వ తేదీ ఉదయం 11 గంటలకు విజయవాడ గెస్టుహౌస్‌లోను కలుసుకొని స్వాతంత్ర్య యోధుల పింఛను సౌకర్యాల సమస్యలను గురించి చర్చిస్తారని శ్రీ మల్లెల శ్రీరామమూర్తి తెలియజేస్తున్నారు.

## అ. తారసింగ్ నియామకం

న్యూఢిల్లీ, డిసెంబరు 16: భారత విదేశాంగశాఖ కార్యదర్శులలో ఒకరైన శ్రీ అవతార్‌సింగ్‌ను స్విట్జర్‌లాండ్‌లో భారత రాయబారిగా నియమించారు.

# సమగ్ర విద్యా బిల్లు కోసం ఉపాధ్యాయుల విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 16: సమగ్ర విద్యావ్యవహారాల బిల్లును రాష్ట్ర శాసన సభ వచ్చే సమావేశంలోనే ప్రవేశపెట్టవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య నిన్న రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ బిల్లు ప్రతిపాదన ఇప్పటికే చాలా ఆలస్యమయినదని సమాఖ్య పేర్కొన్నది.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ మారిపు బాలకృష్ణమ్మ, ప్రధాన కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం సమయములో సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయుల సమస్యలను సానుభూతితో పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఉదారపింఛను పథకాన్ని సెలక్షన్ గ్రేడ్ పథకాన్ని ప్రభుత్వేతర ఉపాధ్యాయులకు కూడా వర్తింప జేయాలని వారు సూచించారు. సలహాదారుల పాలన సమయంలో జారీ అయిన జి. ఒ. 30—3—70 ను కుదుర్చుకున్న ఒప్పందానికి 6—9—72న ప్రజా ప్రభుత్వం తరపున చేయబడిన ప్రకటనలకు విరుద్ధంగా వున్నదని, దానివల్ల ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరిగిందని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కరవుభత్యాన్ని కేంద్ర ప్రభుత్వ సిబ్బంది డి. ఎ. తో సమానంగా పెంచాలని కూడా వారు కోరారు. ఈ నెల 24 న తేదీన జరుగనున్న రాష్ట్ర మంత్రివర్గం తొలి సమావేశం అజెండాలో ఈ సమస్యలను చేర్చవలసిందిగా వారు కోరారు. కొత్త మంత్రివర్గం ఏర్పాటువల్ల వారు హర్షం ప్రకటించారు.

## గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. మార్గశిర బ. అష్టమి: 1973 వ సం. డిశంబర్ 17 సోమవారం సూర్య : బ. అష్టమి : ప. 10.24 ఉత్తర : ప. 2.44, వర్జ్యం : రా. 11.20 మొదలు 12.58 వరకు.

1973 వ సం. డిశంబర్ 18 మంగళవారం మంగళ : బ. నవమి : ప. 10.17, పూర్వ : ప. 3.20, వర్జ్యం : రా. 11.44 మొదలు 1.25 వరకు,

## దినఫలం

17 12 1973 సోమవారం

శక సం. 1895 మార్గశిరమాసం 26

మేషం : కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన సందేహాలు కలుగుతాయి. వృత్తిలో సాటివారితో పోటీ పెరుగుతుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

వృషభం : మునుముందు మీకు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. వ్యాపారంలో అదాయం పెరుగుతుంది. మిత్రుల సహకారం లభిస్తుంది.

మిథునం : అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. దైనందిన కార్యాలు నెరవేరుతాయి.

కర్కాటకం : వృత్తిలో అనుకూల వార్తలు వింటారు. సహనముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభించగలదు.

సింహం : ఇరుగుపొరుగుతో కలసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు సకాలానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

కన్య : ఇదివరకు మీ కార్యక్రమాలలో ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. ఉద్యోగంలో గౌరవం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల : వృత్తిలో యితరులకి విశేషంగా నమ్మడం తగదు. సహనముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది.

వృశ్చికం : వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సకాలానికి అందుతుంది. సంతానానికి సౌఖ్యం సంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు : అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

మకరం : ఈ దినం మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి రాణిస్తుంది.

కుంభం : ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. ఆందోళన కలుగుతుంది.

మీనం : మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

—మహీ

## సుందరకాండ

యామినిజాల పద్మనాభశాస్త్రము

46వ సర్గ

స కపిర్వాయుసూనుస్తం వ్యోమ్ని శరవర్షిణం
వృష్టిమంతం పయోదాంతే పయోద మివ మారుతః 25

వర్షాంత కాలంలో వాయువు మేఘాన్ని చెదరగొట్టినట్టు వాయుపుత్రుడు బాణవర్షాన్ని కురుస్తూన్న దుర్దరుణ్ణి అవలీలగా చెదరగొట్టాడు.

(రెండు చేతులూ మహావేగంతో ఊపడం మూలాన బాణాలు ఆ వేగానికి చెదిరిపోయాయి అని గ్రహ్యం. బాణాలు వర్షిస్తూన్న దుర్దరుణ్ణి అడ్డగించాడని అర్థం.)

అర్ద్యమాన స్తతస్తేన
దుర్దరేణాని తాత్మజః:
చకార నినదం భూయో
వ్య వర్ధత చవీర్యవాన్ 26

దుర్దరుని బాణాలు అలా వస్తూనే ఉన్నాయి. వాటిని చెదరగొట్టుతూనే వాయునందనుడు మళ్లీ ఒక పెడబొబ్బ పెట్టి కొండంత పెరిగిపోయాడు.

స దూరం సహసోత్పత్య
దుర్దరస్య రదేహరి:
నిపపాత మహావేగో
విద్యుద్రా శిర్విరా విద 27

వాడి వాడి కోలలకు అందక ఆకాశం మీద మరీ దూరంగా ఎగిరిపోయాడు. ఆ యెగరడంలో మారుతి చూపిన వేగం మహాద్భుతమైనది. ఆలా మహావేగంతో పైకెగిరి అంత వేగముతో వచ్చి కొండ మీద పిడుగు పడ్డట్టు దుర్దరుడి రథం మీద పడ్డాడు.

(ఆకనిపాతం వల్ల అంత కొండా నామరూపాలు లేనట్టు మూర్ణమవుతుంది. ఈ ఉపమానం వల్ల దుర్దరుడు సర్వనాశం అయాడని సూచన. సామాన్యంగా అతిశయ ఉపమాలంకారం సార్థకంగానే ఉంటుంది.)

తత స్స మథితాష్టాశ్వం
రథం భగ్నాక్ష కూబరం
విహాయాన్య త్పత ద్భూమౌ
దుర్దరస్త్యక్త జీవిత: 28

ఇంకేముంది! గుర్రాలు అట్టముక్కలై పోయాయి. రథం చిన్నాభిన్నం అయింది. దుర్దరుడి ప్రాణవాయువులు వాయువులో కలిసిపోయాయి. కళేబరం రథం మీంచి కింద పడిపోయింది.

తం విరూపాక్షరూపాక్షా
ద్భుషా స్త్య నిపతితం భువి
తపుజాతరోష దుర్ధర్షా
పుత్రేతతురథింద్రమవు 29

నిరూపాక్షుడూ, యూపాక్షుడూ దుర్దరుడు చావడం, తమ కళ్ల ముందు ముద్దయి పడడం చూశారు. రోషంతో మండిపడ్డారు. వాళ్లేమి సామాన్యులా? వాళ్ల పేరు వింటేనే చాలు. పగవారి ప్రాణాలు శరీరాలనువిడిచి పారిపోతాయి. రణరంగంలో వాళ్లనెదిరించి నిలిచినవారెవరు. ఆ యిద్దరూ అలాగే చప్పున ఉప్పరానికి నిప్పులాగా ఎగిరారు.

స తాభ్యాం సహసోత్పత్య
విష్టితో నిమతేంబరే
ముద్గరాభ్యాం మహాబాహు
ర్యక్షస్యభిపతః కపిః 30

దర్దురుణ్ణి హతమార్చి పైకెగిరిపోయి ఆకాశంమీద అత్యాడంబరంగా విహరిస్తున్న హనుమంతుణ్ణి నమీపించి ఇనుప గదలతో గుండెలమీద గురి చూసి కొట్టారు.

తయోర్వేగవ తోర్వేగం
నిహత్యస మహాబల :
నివపాత పున ర్భూమౌ
సువర్ల ఇవవేగిత: 31

ఆ రాక్షసుల గదలు హనుమంతునికి తగిలి తగలగట్టయాయి. వాళ్లనలా విడిచిపెట్టి గరుత్మంతుడులాగా చప్పున మహావేగముతో మారుతి భూమిమీదికి దిగాడు.

స సాలవృక్ష మాసాద్య
సమున్మూల్య చ వానర :
లావుభౌ రాక్షస వీర
జఘన పవనాత్మజ : 32

ఒక పెద్ద మర్రి చెట్టు ఎదురుగా కనిపించింది. కూకటి వేళ్లతో పెళ్లగించాడు. ఆ వీర సేనాధినతులను ఇద్దరినీ ఒకే దెబ్బతో నిబ్బరించి కొట్టాడు.

(పవనాత్మజ: వాయుపుత్రుడు— అనే ప్రయోగం వల్ల వాయువులాగా విజృంభించి కొట్టడం ఆ దెబ్బకి వాళ్లు చావడం సూచన)

[వ 1 వం]

## ఆంధ్రా యూనివర్సిటి — నోటిఫికేషన్

1974 ఫిబ్రవరిలో నిర్వహించవలసిన ఈ క్రింద తెలిపిన సప్లిమెంటరీ పరీక్షలు వాటి షెడ్యూలుగా తెలిపిన తేదీలలో ప్రారంభమగాలవు. దరఖాస్తు ఫారములు ప్రిన్సిపాళ్లనుండి ఆఖరుతేది 31—12—73 లోపల యిచ్చేటట్లు పరీక్ష దరఖాస్తు ఫారములను సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్ నుండి పొందవలెను. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు వారు ఏ బ్యాచ్‌కు పరీక్షా కేంద్రములకు పరీక్షల ప్రారంభమునకు పదిరోజులు ముందుగా వెళ్లి ఆ కేంద్రముల చీఫ్ సూపరింటెండెంట్లకు తగిన గుర్తింపు పత్రములు చూపి తాము హాల్‌టికెట్లను, షెడ్యూలుబుల్ ఫీజులను స్వయంగా పొందవలెను. షెడ్యూలుబుల్‌ఫీజులను సరఫరాచేయమని వచ్చే అభ్యర్థనలు రిజిస్ట్రార్‌వారి ఆఫీసులో పరిశీలించబడవు. కాని ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు నున్న అభ్యర్థులు పరీక్షల ప్రారంభమునకు 15 రోజులు ముందుగా స్వంత చిరునామా గల స్టాంపులు అంటించిన కవరును పంపి యూనివర్సిటి ఆఫీసు నుండి షెడ్యూలుబుల్ ఫీజులను పొందవచ్చును.

బి. ఏ. బి. ఎస్‌సి., బి. ఎస్‌సి (హోమ్ సైన్స్) మరియు బి. కామ్ - న్యూ స్కీమ్

మొదటి సంవత్సరాంతమున 18—2—1974 మ. 2 గం. కు
2 వ సంవత్సరాంతమున 21—2—1974 మ. 2 గం. కు

యూనివర్సిటి ఆఫీసు, వాల్తేరు } ఎం. గోపాలకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్.

## నిడదవోలు మునిసిపాలిటీ, నిడదవోలు

### టెండరు నోటీసు

నిడదవోలు పురపాలక సంఘ పాఠశాలల కొరకు నిర్మించబడ్డ యీ దిగువ సుదుపారించిన పనులు చేయుటకు లెవరేసిన టెండరు 5—1—1974 తేది సా. గం. 4.00 ల వరకు నిడదవోలు మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ వారిచే స్వీకరింపబడి అదేరోజు సాయంత్రం గం. 4.30 లకు హాజరైన టెండరుదారుల సమక్షములో తెరవబడును. టెండర్ దాఖలు చేయవలసిన టెండర్ ఫారములు రు. 5.00 మునిసిపల్ జిజ్ఞాలో చెల్లించి పొందవచ్చును. టెండరు షరతులు యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| పనుల నెం. | పని వివరం | పని మేటు మొత్తం | జత చేయవలసిన ధరావతు సొమ్ము |
|---|---|---|---|
| 1. | 15వ వార్డులో పీరభద్ర అండ్ సన్స్ పొంత పీరి పాడు గునా బి.టి. రోడ్డు ఫారమేషను చేయుట. | రు. 12080 | రు. 604 |
| 2 | 10వ వార్డు జేడ్ పావుర్ రోడ్డున మెయిన్ టెయిన్ చేయుట. | 21775 | 1090 |
| 3. | పాత పంగిడి రోడ్డును గాంధి విగ్రహం నుండి యర్రగూడెం రోడ్డు జంక్షన్ వరకు మెయిన్ టెయిన్ చేయుట. | 37825 | 1892 |

మునిసిపల్ ఆఫీసు, నిడదవోలు. తేది 10—12—73. (సం) ఎ. వి. వి. ప్రసాదరావు, స్పెషల్ ఆఫీసరు.

## ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

నాగార్జునసాగర్ పం

# ఉపగ్రహం ద్వారా బోధనకు టెలివిజన్ కార్యక్రమాలు

## ఒకటిన్నర ఏళ్ళలో దేశంలో 2500 గ్రామాలకు ప్రసారం కాగల అవకాశం

అహమ్మదాబాద్, డిసెంబరు 16 : 1974 ఏప్రిల్ నాటికి ప్రయోగించబడే ఒక ఉపగ్రహం (జియో సింక్రానస్ శాటిలైట్)నుంచి, భారతదేశంలోని 7 రాష్ట్రాలలో వున్న సుమారు 2,500 గ్రామాలకు 1975 సంవత్సరపు మధ్యకాలానికి విద్యా బోధన సంబంధమైన టెలివిజన్ కార్యక్రమాలు సదాసరి ప్రసారం కాగలవని తెలుస్తున్నది.

ఇక్కడ భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇ. ఎస్. ఆర్. ఒ.) కి చెందిన అంతరిక్ష ప్రయోగిక కేంద్రం (స్పేస్ అప్లికేషన్స్ సెంటర్)లో, ఎ. టి. ఎస్— ఎస్. (అనగా అప్లికేషన్స్ టెక్నాలజీ శాటిలైట్—ఎస్)అనే ఈ ఉపగ్రహం, ప్రయోగించబడే తేదీ దగ్గర పడుతున్నకొద్దీ దీనికి సంబంధించిన కృషి బాగా జోరుగా సాగుతున్నది.

ఈ తొలిన ఉపగ్రహాన్ని, అమెరికాలోని జాతీయ ఎయిరోనాటిక్స్,అంతరిక్షవ్యవహారాల సంస్థ (నాసా) చేత "కేప్ కెనడీ" నుంచి ప్రయోగించటం జరుగుతూంది. అమెరికా మీదుగా, ఒక ఏడాదిపాటు పరిశోధనప్రయోగాల అనంతరం లూ ఉపగ్రహాన్ని భారత్ వైపుగా మరలించటం జరుగుతుంది అని ఇక్కడి స్పేస్ కేంద్రం డైరెక్టర్ శ్రీ యశ్‌పాల్, పి. టి. ఐ. విలేఖరికి తెలియచేశారు.

ఎ. టి. ఎస్— ఎస్. ఉపగ్రహానికి వ్యయం కొన్నివేల డాలర్లు అవుతుంది. దీన్ని గురించి తుది దశ పరీక్షలు సాగుతున్నవి అని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమాన్ని ఒక సంవత్సరపు ఉపగ్రహ బోధనా టెలివిజన్ పరీక్షాత్మక కార్యక్రమం (శాటిలైట్ ఇన్‌స్ట్రక్షనల్ టెలివిజన్ ఎక్స్‌పెరిమెంట్ లేక పాడి అక్షరాలలో ఎస్. ఐ. టి. ఇ )అని వ్యవహరిస్తున్నారు.

——:o:——

## తమిళనాడులో విస్తృతంగా వర్షాలు

మద్రాసు, డిసెంబరు 16: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వల్ల తమిళనాడులో నిన్న నేడు విస్తారంగా వర్షాలు పడ్డాయి.

ఈదురుగాలి మూలంగా మండలానికి రామేశ్వరం ద్వీపానికి మధ్య రైలు బండ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. ప్రయాణం సాగించడానికి ప్రయత్నించిన రెండు రైలు బండ్లు, కొన్నిచోట్ల పట్టాలు నీటిలో మునిగి ఉన్నకారణంగా వెనుకకు తిరిగి రావలసి వచ్చింది.

మద్రాసు నగరంలో వర్షం మూలంగా నిన్న గురువు పండెయులు, తమిళనాడు—హైదరాబాద్ రంజీక్రికెట్ మాచ్ జరుగలేదు. అయితే ఈ ఏడాది ఇంతవరకు ఈశాన్య ఋతుపవనాలు విఫలం కావడంతో నగరంలో మంచినీటి సరఫరాకు విధించబడిన 50 శాతం కోత దృష్ట్యా ఈ వర్షాలు వాంఛనీయమైనవే.

## దక్షిణ తమిళనాడు కోస్తాలో తుఫాన్ తాకిడి

మద్రాసు, డిసెంబరు 16 : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గత రాత్రి దక్షిణ తమిళనాడు కోస్తాను పంబన్ వద్ద తాకిందని వాతావరణ పరిశోధన కార్యాలయంవారు ప్రకటించారు. దాని ప్రభావం కింద మద్రాసు నగరంలోను, పరిసరాలలోను నేటి సాయంకాలం వరకు వర్షం పడుతుందని కూడా వివరించారు.

## హెబ్బార్ రైల్వే స్టేషన్ ధ్వంసం

హుబ్లీ, డిసెంబరు 16 : మహారాష్ట్ర వ్యతిరేక ఆందోళనకారులు నిన్న ఇక్కడకు 16 కిలోమీటర్ల దూరంలో వున్న హెబ్బార్ రైల్వేస్టేషన్‌ను ధ్వంసం చేశారని రైల్వే అధికారులు తెలియజేశారు.

స్టేషన్‌లోని సిగ్నలింగ్ పరికరాలను ఆందోళనకారులు పాడుచేశారని తత్ఫలితంగా హుబ్లీ గదగ్ విభాగంలో రైళ్ల రాకపోకలకు నిన్నటి సాయంకాలంవరకు అవరోధం ఏర్పడిందని వారు చెప్పారు.

## ఉత్తరాదిలో లోకో సిబ్బంది సమ్మె

న్యూఢిల్లీ, డిసెంబరు 16: ఢిల్లీ, అలహాబాద్, లక్నో, మొరాదాబాద్, ఫిరోజ్‌పూర్, జోధ్‌పూర్, బికానీర్ డివిజన్‌లోని రైల్వేలో లోకోరన్నింగ్ సిబ్బంది నిన్న సాయంకాలం 6 గంటలనుంచి నిరవధిక సమ్మెను ప్రారంభించినట్లు అఖిలభారత లోకోరన్నింగ్ సిబ్బంది సంఘం ఉపాధ్యక్షులు, శ్రీ ఆర్. మేవాలాల్ ప్రకటించారు.

## యుద్ధఖైదీల మార్పిడి కేసు : పాక్ ఉపన హరణ

దిస్పూర్, డిసెంబరు 16 : భారతలోని పాక్ యుద్ధ ఖైదీలను తిరిగి పంపాలని పాకిస్థాన్ ప్రధాన కార్యాలయాన్ని ప్రపంచన్యాయస్థానం తన రోజుల జాబితాలోనుంచి తీసివేసింది.

పాకిస్థాన్ అభ్యర్థనపైనే కోర్టు ఈ నిర్ణయం తీసుకున్నది.

బుద్ధగయలో నిర్మించబడిన జపానీ బవుద్ధాలయానికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఈ 6వ తేదీన ప్రవేశోత్సవం జరిపారు.

## జోర్డాన్ నాయకులతో కిసింగర్ చర్చలలో ఏకీభావం

అమ్మాన్, డిసెంబరు 16 : అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింగర్, జోర్డాన్ ప్రధాని జియాద్ అనరిజాబ్‌లు తాము ఇక్కడ జరిపిన చర్చలలో పూర్తి ఒప్పందానికి వచ్చినట్లు ప్రకటించారు.

డాక్టర్ కిసింగర్ టెల్ అవీవ్‌కు బయలుదేరి వెళ్లే ముందు విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, పశ్చిమాసియాపై జరగనున్న శాంతి మహాసభ లక్ష్యాలను గురించి, ద్వైపాక్షిక సంబంధాలను గురించి తాను జోర్డాన్ రాజు, ఆయన సహచరులు కొన్ని గంటల సేపు చర్చలు జరిపినట్లు తెలిపారు.

అన్ని అంశాలపైన ఉభయ పక్షాల అభిప్రాయాలలో పూర్తి సామీప్యత గోచరించిందని ఆయన అన్నారు.

జోర్డాన్ ప్రధాని డివాయ్ మాట్లాడుతూ ఈ చర్చలు చాలా ఫలప్రదమని తాము అన్ని అంశాలపైన పూర్తి ఒప్పందానికి వచ్చామని చెప్పారు.

## రాపర్స్ నుంచి లోకసభకు ఉపఎన్నిక

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : మహారాష్ట్రలోని అమ్రోతి— నాగ్పూర్ ప్రాంతంలోరాప్టెక్స్ నియోజక వర్గంనుంచి లోక్‌సభకు జరిగే ఉప ఎన్నికకు పార్టీ అభ్యర్థిగా శ్రీ ఆనందరావు జె. కుంబార్‌ను కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నేడు నిర్ణయించింది.

డాక్టర్ ఎ. ఎస్. సోనార్ మృతివల్ల ఈ ఉప ఎన్నిక జరుగుతోంది. జనవరి 13వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

## గవర్నర్ ఖండూభాయ్ దేశాయ్ కంటికి శస్త్రచికిత్స

హైదరాబాద్, డిసెంబరు 16 : గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌గారికి ఇవాళ కంటిలో పెరిగిన కాయదండలకు డాక్టర్ సి. శివారెడ్డి శస్త్రచికిత్స చేశారు. గవర్నరుగారు క్రమంగా కోలుకొంటున్నారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ఇతర మంత్రులు, అధికారులు ఆసుపత్రిలో శస్త్రచికిత్సకు ముందు, వెనుక ఆయనను చూసి వచ్చారు.

బెంగుళూరు, డిసెంబరు 16 : కర్ణాటక ప్రభుత్వం ఈ సంవత్సరం ఇంత వరకు30 వేల టన్నుల వరిధాన్యం సేకరించింది. గత సంవత్సరం ఇదే కాలంలో 8397 టన్నులు మాత్రమే సేకరించడం జరిగింది.

## ఎయిర్‌లైన్స్ లాకౌట్ రద్దు కాగల సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : ఇండియన్ ఎయిర్‌లైన్స్ మేనేజిమెంటువారు, విమాన సర్వీసుల ఇంజనీర్ల సంఘం సహకరించే సందర్భంలో, వచ్చే రెండు మూడు రోజులలోను లాకౌట్ ఎత్తివేయగలరని తెలుస్తున్నది.

——:o:——

## మార్సెయిల్స్‌లోని దొత్యనంస్థలో బాంబు పేలి ఒకని మృతి : పలువురికి గాయాలు

మార్సెయిల్స్ ఫ్రాన్స్, డిసెంబరు 16 మొన్న ఇక్కడ అల్జీరియన్ కాన్సులేట్‌లో ఒక బాంబు పేలి ఒక వ్యక్తి మరణించాడు.మరో పదిమంది తీవ్రంగా గాయపడ్డారు.

కాన్సల్ జనరల్ మహ్‌జిద్ గౌర్‌సహా 20 మందిస్వల్పంగాగాయపడ్డారనిపోలీసులు తెల్పారు.

## 5 వ ప్రణాళికలో రైల్వేలకు రు 2350 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, డిశంబరు 16 : 1978—79 నాటికి రైల్వేకు 30 కోట్ల టన్నుల సరుకులను రవాణా చేయగలిగేందుకు వీలుగా రైల్వేలలో 5వ ప్రణాళికలో 2350 కోట్ల రూపాయలు కేటాయించారు.

ఈ ప్రణాళిక కాలంలో ప్రయాణికుల రాకపోకలు ఏడాదికి 4 శాతం పెరగగలవని కూడా భావించారు.

ఇదిగాక నాలుగు మెట్రోపాలిటన్ నగరాలకు మెట్రోపాలిటన్ రైల్వే రవాణాకుగాను 200 కోట్ల రూపాయలు కేటాయిస్తారు.

రైల్వేలకు ప్రణాళికా కేటాయింపులలో 68 శాతం వాగనులు సంపాదించడానికి, రైలు మార్గాలపై పనులకు వినియోగిస్తారు. ఇర్పు తగ్గించి, భద్రతను పెంపొందించడానికి ఉద్దేశించిన పనులను కూడా నిర్వహిస్తారు.

వాగన్ల కొనుగోలుకు 900 కోట్ల రూపాయలు, రైలుమార్గంపై పనులకు 500 కోట్ల రూపాయలు పెట్టుబడికి సంకల్పించారు.

అయిదవ ప్రణాళికా కాలంలో సరుకుల రవాణా, ప్రయాణికుల రాకపోకలకు సంబంధించి అదనపు అవసరాలను తీర్చేందుకుగాను 1300 అదనపు ఇంజన్లు, లక్షకు పైగా వాగన్లు, 7500 కోచ్‌లు, 50 రైలు కార్లు రైల్వే శాఖ సేకరిస్తుంది.

——:o:——

## జాతీయ వేతన విధానం తయారీకి ప్రత్యేక విభాగం

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : జాతీయ వేతన విధానాన్ని రూపొందించడానికి కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖలో ఒక ప్రత్యేక విభాగం నెలకొల్పబడుతున్నది.

నిన్న ఇక్కడ జరిగిన కార్మిక మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ సంప్రదింపుల సంఘం సమావేశంలో కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ఈ విషయం తెలియజేశారు. ఈ విభాగం నెలకొల్పడానికి మంత్రివర్గం నిశ్చయించిందని, అవసరమైన చర్యలు గైకొనబడుతున్నదని ఆయన అన్నారు.

పారిశ్రామిక సంబంధాలకు సంబంధించి సమగ్రమైన బిల్లు రూపొందించబడుతున్నదని, సాధ్యమైనంత త్వరలో అది పార్లమెంటులో ప్రవేశపెట్టబడుతుందని ఆయన తెలిపారు.

——:o:——

## స్వర్ణ నియంత్రణ ఉత్తర్వు రద్దుకు అర్స్ విజ్ఞప్తి

బెంగుళూరు, డిసెంబర్ 16: స్వర్ణ నియంత్రణ ఉత్తర్వు వల్ల ప్రయోజనం ఏమీ కలగడం లేదు గనక దానిని రద్దు చేయవలసిందని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజఅర్స్ నిన్న కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించారు.

తొలి జాతీయ విశ్వకర్మ మహాసభలో ప్రధాన అతిథిగా ప్రసంగిస్తూ, మంత్రులు రెజిస్ట్రేటర్ల భార్యలతో సహా అందరూ స్వర్ణ నియంత్రణ ఉత్తర్వును ఉల్లంఘించి అధికంగా బంగారం గల నగలు కొనుగోలు చేస్తున్నారని, అంతే గాక ఈ ఉత్తర్వును అమలు పరచడం కష్టమైన పాలనుపని అయిన అన్నారు.

ఈ ఉత్తర్వును ఉపసంహరించడంపైన దిగా కోరుతూ తీర్మానం చేయవలసిందని ఆయన మహాసభకు సూచించారు.

మహాసభకు పంజాబ్ ముఖ్యమంత్రి గ్యాని జైల్‌సింగ్ అధ్యక్షత వహించారు.

## పాక్ ఆయుధ సేకరణపట్ల అప్రమత్తత : జగ్‌జీవన్‌రామ్ సూచన

కలకత్తా, డిశంబరు 16 : పాకిస్థాన్ భారీ ఎత్తున ఆయుధ సామగ్రిని సమకూర్చుకొనటంపట్ల, 'మన భద్రత కోసం' జాగరూకతతో గమనిస్తూ వుండాలని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ చెప్పారు.

పాకిస్థాన్ సైనిక సంబంధమైన సామగ్రిని, ఆయుధాలను సేకరించటం గురించి వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ రామ్ ఆవిధంగా అన్నారు.

పాకిస్థాన్ ఇప్పుడు ఒక వైపు సరిహద్దు వుండటంతో మెరుగైన స్థితిలో వున్నదా? అని అడగ్గా, 1971 డిశంబరు 3వ తేదీ నాటికంటే పాకిస్థాన్ మెరుగు అయిన స్థితిలో వుందని శ్రీ రామ్ అన్నారు.

శ్రీ జగ్జీవనరామ్ ఒక రోజు పర్యటనకు ఇక్కడికి వచ్చారు.

హిందూ మహా సముద్రంలో అమెరికా నౌకాబలాల ఉనికి గురించి మీ అభిప్రాయం ఏమిటి అని అడగ్గా, ఏ అగ్రరాజ్యం అయినా సరే, తన నౌకాదళాలను హిందూ మహా సముద్రంలో వుండేట్లు చేయటం వాంఛనీయంకాదని రక్షణ మంత్రి అన్నారు.

——:o:——

## అమూల్ సేల్ బ్లాక్ మార్కెట్ చేశారన్న ఆరోపణపై వర్తకుని అరెస్టు

భీమవరం, డిశంబరు 16 : రూ.13.85 లకు విక్రయించవలసిన అమూల్ స్ప్రే బ్లాకు మార్కెట్‌లో రూ. 25 లకు విక్రయించాడన్న ఆరోపణపై స్థానిక ఫ్యాన్సీ వర్తకుడు శ్రీ బొండాడ వెంకటసూరయ్యను అత్యవసర వస్తువుల చట్టం క్రింద భీమవరం ఎస్. ఐ. శ్రీ కె. గణపతిరావు అరెస్టు చేశారు. నేడు జామీనుపై విడుదల చేశారు. (స్వ. వి.)

బెంగుళూరు, డిశంబరు 16 : నేటి ఉదయం ఒక సినిమా హాలుమీద కొందరు రాళ్లు రువ్వారు. పోలీసులు వారిని తరిమివేశారు.

## మీరట్‌లో కర్ఫ్యూ సడలింపు

మీరట్, డిశంబరు 16 : మీరట్ పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో నేటి ఉదయం 8 గంటలనుంచి 11 గంటలవరకు కర్ఫ్యూ సడలించారు. రెండురోజుల అల్లర్లలోను మృతుల సంఖ్య ఎనిమిది అని జిల్లా మెజిస్ట్రేట్ ప్రకటించారు.

## కర్నాటకలో ప్రశాంతత

( 1వ పేజీ తరువాయి)

పెట్టబడినట్లు చికోడి మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు జిల్లా అధికారులకు చెప్పారు.

## దహనమైన పోలీసు కుటుంబానికి సహాయం

బీజాపూర్, డిసెంబరు 16 : కన్నడ అనుకూల ఆందోళనకారులు గురువారంనాడు రబ్‌కవిలో సజీవంగా తగులబెట్టిన పోలీసుకానిస్టేబుల్ కుటుంబానికి సహాయంగా ఒకరోజు జీతం విరాళం ఇవ్వాలని బీజాపూర్ జిల్లాలోని పోలీసులు అందరూ నిర్ణయించుకున్నారు.

గురువారంనాడు మదోల్, రబ్‌కవి, జంఖండేలలో పోలీసులు జరిపిన తుపాకి కాల్పులను గూర్చి మేజిస్ట్రేట్ విచారణకు బీజాపూర్ డిప్యూటీకమిషనర్ ఉత్తర్వులిచ్చారు. మొదోల్‌లో జరిగిన తుపాకి కాల్పులలో ఒక వ్యక్తి మరణించాడు. మరో ఇద్దరు గాయపడ్డారు.

## బొంబాయి బంద్‌కు శివసేన పిలుపు

బొంబాయి,డిసెంబరు16 : మహారాష్ట్ర కర్ణాటక సరిహద్దు విషయమై ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనలో కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలలో మహారాష్ట్రులపై అమానుష కృత్యాలు జరిగాయని ఆరోపిస్తూ, శివసేన మంగళవారంనాడు "బొంబాయి బంద్" కు పిలుపు ఇచ్చింది.

"మనజనం అమానుష కృత్యాలకు లోనవుతున్నప్పుడు మనం మిన్నకుండ జాలము" అని శివసేన నాయకుడు శ్రీ బాల్‌ఠాల్ రేగత్రాత్రి అన్నారు.

## శాసనసభ్యుల విజ్ఞప్తి

బెంగుళూరు, డిసెంబరు 16 : కర్ణాటకకు చెందిన ముగ్గురు కాంగ్రెసు ఎం. పి, లు, 37 మంది శాసన సభ్యులు దవర్జన్యాన్ని విడనాడవలసిందని కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉభయరాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి మహాజన సంఘం నివేదికను అమలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్నివారు అర్థించారు.

## ముఖ్యమంత్రికి నల్లగొండజిల్లా రైతుల ప్రతినిధివర్గం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 16 : నాగార్జునసాగర్ ఏడవ కాలువనుంచి ఎనిమిదవ బ్లాక్ నుంచి పదమూడవ బ్లాక్ వరకు రెండవ పంట కాలంలో మెట్ట పంటలకోసం నీరు విడుదల చెయ్యాలన్న ప్రభుత్వ నిర్ణయం ఈ ప్రాంతం రైతులకు చాలా ఆందోళన కలుగజేసిందని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునః పరిశీలించాలని నల్లగొండ జిల్లాకు చెందిన ఒక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు నేడు విజ్ఞప్తి చేసింది.

పార్లమెంటుసభ్యుడు శ్రీ కె.రామకృష్ణారెడ్డి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. రంగారెడ్డి, శాసన సభ్యులు శ్రీయుతులు కె. జితేంద్రరెడ్డి, టి, కృష్ణారెడ్డి, పి. గోవర్ధనరెడ్డి, బి. వెంకటనరసయ్య, వై. గోపయ్య, పంచాయతీసమితి అధ్యక్షులు, తదితరులు మొత్తం 18 మంది ఈ ప్రతినిధివర్గంలో ఉన్నారు.

ఎడమకాలువక్రింద ఉన్న ఈ ప్రాంతం భూములన్నీ మాగాణి పంటలకు అనువైన భూములనీ, గత మూడు సంవత్సరాలుగా మాగాణి పంటలకు నీరు విడుదల అవుతున్న సందర్భంగా ఈ ప్రాంతంలో పంటలవిధానం ఒకరకమైన మార్పు వచ్చిందనీ, ఇప్పుడు రెండవ పంటకాలంలో మెట్ట సాగువలన భూసారం, దెబ్బతిని మొదటి పంటకే ముప్పు వాటిల్లగలదనీ, అదీగాక వేరుశనిగవంటి పంట లకొరకు విత్తనాలు దొరకకపోవడమేగాక, ఖర్చుకూడా అధికమనీ, ఈ కారణాల దృష్ట్యా 13వ బ్లాక్ వరకు వెంటనే మాగాణి పంటల కొరకు నీరు విడుదల అయ్యేట్లు చూడాలని వారు సమర్పించిన వినతి పత్రంలో కోరారు.

——:o:——

## పోస్టులు రన్నర్‌పై అఘాయిత్యం : తపాలాసంచి అపహరణ

హైదరాబాద్, డిసెంబరు 16: వరంగల్లు జిల్లా బొంద వాగేడులు వద్ద మలేరియా కార్యకర్త మహమ్మద్‌ముక్తానిని తుపాకులు గల 12 మంది ఉగ్రవాదులు చుట్టుముట్టి అతనివద్ద గల రు. 27 లక్షాన్నారు. అతనిని కొట్టారని ఇక్కడి పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ కార్యాలయం పత్రిక ప్రకటన తెలియజేస్తున్నది.

జనగామ డి. ఎస్. పి. స్వయంగా దర్యాప్తు చేస్తున్నారు.

సిద్ధవటం పోలీసు స్టేషను పరిమితిలోని అటవీ ప్రాంతంలో 12 వ తేదీన పేరన్ రెడ్డి సుబ్బయ్య శవం దొరికింది. చేతిగాటికి (ఆరంపీట్) తుపాకి దెబ్బ తగిలింది. వెనుక పాడిచారు. కర్ర దెబ్బలు ఉన్నాయి.

జ్యోతి గ్రామానికి చెందిన అయిదుగురు ఈ దారుణం కావించి ఉంటారని భావిస్తున్నారు. చిరకాలంగా గల కక్షలు ఈ నేరానికి కారణం అని భావిస్తున్నారు. కడప డి. ఎస్. పి. స్వయంగా దర్యాప్తు చేస్తున్నారు..

తప్పిరెడ్డిపల్లి పోస్టులరన్నరు పై మొదిగారి నరసింహులు అతని కుమారుడు కర్రతో దురుసుగా ప్రవర్తించారని అతని వద్దనుండి పోస్టులు సంచిని లాగుకుపోయారని తెలుస్తున్నది. తపాలా సంచిలో కొద్ది మామూలు ఉత్తరాలుమాత్రమే ఉన్నట్లు తపాలా అధికారులు చెప్పిన దానినను సరించి తెలుస్తున్నది. తిప్పారెడ్డి పల్లిలో గ్రామ కక్షలు ఉన్నాయి. ప్రొద్దుటూరు డి. ఎస్. పి. స్వయంగా దర్యాప్తు చేస్తున్నారు.

నర్సింగపేట సమీపంలోని అడవులలో 11 వ తేదీన భద్రాచలం డి. ఎస్. పి. గాలింపు కార్యక్రమం జరిపారు. లంబాపాపయ్య(కోయ — 25 సం) పుత్రి మంగమ్మ (20 సం) చిట్టుకున్నారు. ఈ ఉగ్రవాదులు జంగన్న దళంకు చెందిన వారు.

ఒక లైసెన్సు లేని తుపాకిని పాపయ్య నుండి, నాలుగు తూటాలను మంగమ్మనుండి స్వాధీనం చేసుకున్నారు.

భద్రాచలం డి. ఎస్. పి. స్వయంగా దర్యాప్తు సాగిస్తున్నారు.

## ఏలేరు రిజర్వాయరు ఆయకట్టుదారులకు విజ్ఞప్తి

కాకినాడ, డిసెంబరు 16 : ఏలేరు రిజర్వాయరు ఆయకట్టుదారులు తమ సమ్మతి పత్రాలను ఆయా తహసిల్దారులకు అందచేసే 1974 జనవరి 18లోగా అధ్యక్షుల బెటర్ మెంటు కంట్రిబ్యూషన్ మొదటి వాయిదాను చెల్లించవలసిందిగా జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. రంగారావు విజ్ఞప్తి చేశారు. (స్వ.వి.)

## పాములపల్లి గిరిజనుని హత్య : ఉగ్రవాదుల చర్య

కొత్తగూడెం, డిసెంబరు 16: బూరగంపాడు తాలూకా పాములపల్లి గ్రామంలో ఈ 11 వ తేదీన ఒక గిరిజనుణ్ణి ఉగ్రవాదులు తుపాకితో కాల్చి చంపినట్లు ఇక్కడకు ఆలస్యంగా అందిన వార్తలు తెల్పుతున్నాయి.

ఈ గిరిజనుడు పోలీసులకుసమాచారం చేరవేసే వ్యక్తి అనే అనుమానంతో ఉగ్రవాదులు ఇతనిని [illegible] అపహరించుకొనిపోయి, సమీపం[illegible] అడవిలో తుపాకితో కాల్చి చంపారని [illegible] ది.

భద్రాచలం పోలీసు సూపరింటెండెంట్ మొన్న అక్కడకు వెళ్లి తనిఖీ చేసి వచ్చారు.

## తూర్పు గోదావరి జిల్లాలో మంత్రి బత్తిన సుబ్బారావు పర్యటన

హైదరాబాద్, డిశంబరు 16 : సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు డిశంబరు 18 నుంచి తూర్పు గోదావరి జిల్లాలో పర్యటిస్తారు. ఆయన డిశంబరు 17వ హైదరాబాద్ నుంచి బయలుదేరి రాజమండ్రి చేరతారు.

## ముఖ్యమంత్రి తిరుపతి ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 16: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సకుటుంబంగా ఇవాళ ఇక్కడనుంచి బయలుదేరి రైలులో గూడూరు వెళ్లారు. అక్కడ నుండి కారులో తిరుపతి చేరుకుని శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం చేస్తారు.

## పశ్చిమాసియా శాంతి మహాసభ 21 కి వాయిదా

న్యూయార్క్, డిసెంబరు 16: పశ్చిమాసియా సమస్యపై జెనీవాలో జరిగే మంగళవారం నాడు ప్రారంభం కావలసిన శాంతిమహా సభ శుక్రవారం నాటికి వాయిదా పడిందనినిన్నటికక్కడలభిజ్ఞవర్గాలవారుతెలియజేశారు.

మహాసభను ఏర్పాటు చేసే సరతులు అంగీకరించడంలో ఇజ్రేలు చిక్కులు రావడం ప్రధాన కారణమని ఇక్కడివారు భావిస్తున్నారు.

డమాస్కస్, డిసెంబరు 16: జెనీవా మహాసభ జరిగే మంగళవారం నాడు ప్రారంభం కావలసి వున్నది. దాని ఈ సభ జరిగి రెండు రోజులు ఆలస్యంగా ప్రారంభం కావచ్చునని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ హెన్రీ కిసింగర్ వెంట వచ్చిన అమెరికన్ అధికారులు నిన్నటికక్కడ చెప్పారు.

కిసింగర్ బృందం సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో చర్చలు ముగించుకొని వచ్చింది.

కొన్ని సాంకేతికమైన చిక్కులు ఉన్నప్పటికిని జెనీవా సభ జాప్యమవుతుందని ఈ అధికారులు తెలిపారు.

గోలన్ పర్వత ప్రాంతంలో సిరియా, ఇజ్రేల్ దళాల మధ్య కాల్పులు జరుగుతున్న వార్తలు వచ్చిన సమయంలో కిసింగర్ బృందం డమాస్కస్ వచ్చింది. డమాస్కస్‌లో భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేయబడినవి. కిసింగర్ రావడానికి కొద్దిసేపటికి ముందు సిరియా సైనిక ప్రతినిధి ఒక ప్రకటనచేస్తూ ఉత్తర రంగంలో తమ ఆగ్రశ్రేణి స్థానాలను పటిష్టం చేసుకొనడానికి ఇజ్రేలు ప్రయత్నిస్తుండగా సిరియా దళాలు కాల్పులు జరిపినవని , శత్రు పక్షానికి భారీ నష్టాలు కలిగాయని తెలియజేశారు.

## జార్జియాలో రక్షణ మంత్రి పర్యటన

టిబిలిసి, డిసెంబరు 16 : రక్షణ మంత్రి శ్రీ దిమిత్రి ఉస్తినోవ్ ఈ నెల 20 నుంచి 23 వరకు జార్జియా రిపబ్లిక్‌లో పర్యటిస్తారని ఇక్కడి పత్రికలు తెలిపాయి.

## వరంగల్లులో ముఖ్యమంత్రి బొమ్మ దగ్ధం

వరంగల్లు, డిశంబరు 16 : ఈ పట్టణంలోని మున్సిపల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులు మొన్న తరగతులను బహిష్కరించారు. సుమారు ఐదు వందల మంది విద్యార్థినులు పురవీధులలో నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు బొమ్మను తగులబెట్టారు. 'ఆంధ్రులు తిరిగి వెళ్ళాలి''అని నినాదాలు చేశారు.

అనంతరం ఆర్యవైశ్య భవనంలో సభ జరిగింది. తాజా సభ్యుడు శ్రీ టి.పురుషోత్తమరావు, ఎస్. జి. టోల నాయకుడు శ్రీ ఎ. జగన్మోహనరావు, టి. సి. ఎస్. నాయకుడు శ్రీ రామచంద్రన్, విద్యార్థి నాయకులు శ్రీయుతులు నరసింగరావు, టి. (మాన్, వెంకటేశ్వర్లు, నిధాకర్, సుధ్య, భానుమతి ప్రసంగించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కావాలన్న తమవాదాన్ని వారు పునరుద్ఘాటించారు. తమ కార్యక్రమాన్ని త్వరలోనే ప్రకటించ నున్నట్లు వారు తెల్పారు.

అమృతాంజనం

తలనొప్పి, జలుబు, ఇతర బాధలను నిరపాయంగా చవ్వవ పోగొడుతుంది వళ్లనొప్పి, తలనొప్పి, కండరాల నొప్పి, వెణుకులు, జలుబులు—దప్పన తగ్గాలంటే అమృతాంజనం వాడండి. బాధగా వున్నచోట అమృతాంజనం రాయండి. తక్షణం బాధ మాయమవుతుంది. అమృతాంజనం చిన్న సీసాలలోనూ, అదాటేగు పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకి లభించే చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది. అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది.

అమృతాంజన్ లిమిటెడ్
AM/1749

SISTA'S-CIL-217 TEL

థైమెట్* 10-జి

వరి ధాన్యపు పంటలకు ఎడతెగక, చాలాకాలము, శక్తివంతముగా 3-విధముల రక్షణ నిచ్చును.

థైమెట్* 10-జి యొక్క క్రమమైన, మంచిమైన, పొగతో కూడిన చర్య, క్రిమి దీడల నుండి, అవి పట్టక ముందే అంతర్నిర్మితమైన రక్షణ నిస్తుంది. ఇది వాతావరణ పరిస్థితులకు మారదు. ఒకసారి లేదా రెండు సార్లు మాత్రము ఉపయోగించిన చాలు.

సయనమిడ్—వ్యవసాయ రసాయనిక రంగంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన పేరు.




థైమెట్* 10-జి వాడండి మీ వరి పంటలను రక్షించుకొనండి. మీ లాభాలను ఎక్కువ చేసుకోండి.

CYANAMID

సయనమిడ్ ఇండియా లిమిటెడ్ వ్యవసాయ విభాగం
పో. బా. నెం. 9109, బొంబాయి 400 028.

సర్వస్వత్వ హక్కు సయనమిడ్ ఆఫ్ అమెరికా సయనమిడ్ కం., దేశీ ఎస్. కె. యు.ఎస్.ఎ.

సూపర్ ఎనామెల్ కలిగిన కాపర్ వైర్




దీరక్ ప్రొడక్ట్స్‌కు దీప్ స్థాపిక్యుత సొర్ ఇండియా ఎలెక్ట్రికల్ కార్పొరేషన్.

దీపర్‌వారి అతి నాణ్యమైన సూపర్ ఎనామెల్ కలిగిన కాపర్ వైర్ అత్యంత ముఖ్యమైన అనేక యంత్రపరికరాల ఉత్పత్తిలో ఉపయోగించబడుతున్నది. ట్రాన్స్‌ఫార్మర్లు, స్విచ్ గేర్‌లు, ఎలెక్ట్రిక్ మోటారులు, ఫ్యాన










'విద్యార్థులు మళ్లీ సమ్మె చేస్తున్నారా ?...'
'లేదు ! శత్రుఘ్నుసిన్హా నటించిన 'బ్లాక్ నైట్-టో రూప్' సినిమా చూసి వస్తున్నారు!
అదీ ఆనందం !
మీరు కూడ చూడండి !
విజయవాడ-శ్రీవెంకటేశ్వర A.Cలో

'ఈ ఆడవాళ్లు ఇంట దగ్గర వంటలు కూడా మానేసి 'బాబీ' సినిమాకి వస్తే... మన మగాళ్లకి టిక్కెట్లు ఎట్టా దొరుకుతాయి? ...వద...రెండో ఆటకయినా తొందరగా వద్దాం!!...'
ఏనోటవిన్నా బాబీ..బాబీ..బాబీ






# వెనుకబడినప్రాంతంగా కొల్లేటి భూములు : పశ్చిమ గోదావరి కలెక్టరు వాగ్దానం

ఏలూరు, డిశంబరు 16 : కొల్లేటిప్రాంత భూములను వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించే విషయంపై తాము తప్పక పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీ కుమారస్వామిరెడ్డి ఇప్పటికు సమీపానగల మల్కీ మహమ్మద్ పురంలో రైతు దినోత్సవాన్ని ప్రారంభిస్తూ వాగ్దానం చేశారు.

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ డి. ధన్వంతరరెడ్డి అధ్యక్షత వహించారు. కోరమాండల్ ఫెర్టిలైజర్సు, ఇ. ఐ. డి. పారీకంపెనీలు సంయుక్తంగా నిర్వహించిన ఈ రైతు దినోత్సవ సభకు ముందుగా శ్రీ ముదళి స్వాగతం చెప్పారు. అగ్రోసివిస్ట్ శ్రీ జి. ఎస్. మూర్తి, పంటకు కావలసిన ఎన్నో అవసరాల్లో ఎరువులు ఒక భాగం మాత్రమే కనుక ఇతర సదుపాయాలను సక్రమంగా వినియోగించుకున్నట్లయితే దిగుబడిలో చెప్పుకోదగిన తగ్గుదల ఉండదని అన్నారు.

సహకార సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ పట్టి వెంకటరంగ పార్థసారథి, కొల్లేటి భూములు తరచు వరదలకు మునిగిపోయి పంటలు దెబ్బతింటున్నందున ఆ ప్రాంతాన్ని వెనుకబడినదిగా ప్రకటించాలని కోరారు. కలక్టరుమాట్లాడ్తూ, పాతది.ఎం.ఎస్.బ.బుణాలు బకాయిలు చాలా పెచ్చుగా ఉన్నాయని, యివి వెల్లింపబడితేనే కొత్త బుణాలు యివ్వటం సాధ్యం కాని విషయమని స్పష్టం చేశారు. ఈ బుణాల బాకీలు ఏలూరు, చింతలపూడి ప్రాంతాలల్లో మొత్తం రు, 1.5 లక్షల మేరకు ఉన్నాయన్నారు. శ్రీ ధన్వంతరరెడ్డి, ఎరువులను పొదుపుగా సమర్థవంతంగా ఎలా వినియోగించాలో వివరించారు. శ్రీ బోణం రామమోహనరావు డాక్టర్ దివాకర్ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ సి. వి. రమన్ వందన సమర్పణ చేశారు. అనంతరం మాయాబజార్ సినిమాప్రదర్శింపబడింది. (స్వ. వి.)

---:o:---

## డిసెంబరు 30 నుండి లారీల రవాణా బంద్

విజయవాడ, డిశంబరు 16 : కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘం నిన్న సమావేశమైంది. డిశంబరు 30 అర్ధరాత్రి నుండి బంద్ జరప నిశ్చయించారు. కంట్రోలు ధరలకు టైర్లు లభ్యం కానందున, రోడ్లు బాగా లేనందున పోలీసుల దబాయింపునకు నిరసనగా ఈ నిర్ణయం చేశారు. బ్లాక్ మార్కెటులో టైరుకు 200 శాతం అధికంగా చెల్లించవలసి వస్తున్నదని సంఘం ప్రతినిధి పేర్కొన్నారు. మోటారు రవాణా టైసెన్సు ఫీజుద్వారా రాష్ట్ర ప్రభుత్వం రు 16 కోట్లు వసూలు చేస్తున్నదని రోడ్ల నిర్వహణపై నాలుగు కోట్లు మాత్రమే ఖర్చు పెడుతున్నదని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

బంద్ నిర్వహణకు 90 మంది సభ్యులతో కార్యాచరణ సంఘం ఏర్పాటయింది.

---:o:---

## బాపట్లలో జీవితభీమా సంస్థ ఉద్యోగుల నిరసన

బాపట్ల, డిసెంబరు 16: బెంగుళూరులో యూనియన్ నాయకులను సస్పెండు చేసినందుకు నిరసనగా బాపట్లలోని జీవితభీమా సంస్థ ఉద్యోగులు నిన్న ఒక గంట సమ్మె చేశారు. (స్వ.వి)

## బందరు ప్రాంతంలో ధాన్యం ధరల తగ్గుదల

(స్వకీయ విలేఖరి)

బందరు, డిసెంబరు 16 : రాష్ట్ర ప్రభుత్వం చెక్‌పోస్టుల ఎత్తివేయాలన్న ప్రతిపాదనకుతోడు, బ్యాంకులు ఏ రకమైన పరుకులకు లోనులు యివ్వరాదన్న రిజర్వుబ్యాంకు నిర్ణయంతో ఇక్కడ ధాన్యం కొనుగోలుధరలు తగ్గుముఖం పట్టాయి.

గతవారం ముసోరి యింతర హైబ్రీడ్ రకాల వరిధాన్యం 77 కిలోల బస్తా రు. 64 యిప్పుడు 62కు, అక్కుళ్ల ధాన్యం రు57 నుంచి 54కు మించి మిల్లర్లు కొనడంలేదు. ఈ ధరలు యింకా తగు తాయని ప్రభుత్వం నిర్ణయించిన ధరలు ముసోరి రు 57—50, అక్కుళ్లు రు 54 లుకు మించిపోవడం జరగదని కూడా అభిజ్ఞులు అంచనాలు వేస్తున్నారు.

ఇప్పుడు బియ్యం ముసోరి 74 కిలోలు బస్తా రు 115లు అమ్మకం జరుగుతున్నది. అక్కుళ్ల బియ్యం పాతవి 106 రూ. కొత్తవి రు 83లు పాతవి ముసోరి రు 1—60 కిలో, కొత్తవి 1—25, అక్కుళ్లు బియ్యం కొత్తవి రు 1—15, పాతవి 1—50 కిలో అమ్మకం జరుగుతున్నది.

---:o:---

## గుంటూరు మార్కెట్ యార్డ్‌లో ప్రత్తి విక్రయం సమస్య

విజయవాడ, డిసెంబరు 16: గుంటూరు మార్కెటింగ్ యార్డులో ప్రత్తి బేళ్ళు అమ్మకంకు సంబంధించిన సమస్యలపై శ్రీ ఎం. ఇన్నయ్య నాయకత్వాన గుంటూరు జిల్లా ప్రత్తి రైతుల ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిని కలుసుకుని వినతిపత్రం సమర్పించారు.

అగ్నిప్రమాదంలో మార్కెట్ యార్డు బాగా దెబ్బతిన్నదని అమ్మకంకు ప్రత్తి నిలువ చేయడానికి మార్కెట్ యార్డు అనువుగా లేదని, అందువల్ల ఆ యార్డులో అమ్మకాలు వాయిదా వేయాలని వారు కోరారు.

ఆ యార్డులో అమ్మకాలు వాయిదా వేయడానికి తగు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారని శ్రీ ఇన్నయ్య పేర్కొన్నారు. శ్రీ పి.పి.జి. హనుమయ్య, శ్రీ జె. రామారావు ప్రభృతులు ఆ ప్రతినిధి వర్గంలో ఉన్నారు.

---:o:---

## తిరుపతిలో మిని ఉక్కు కర్మాగారం

రాజమండ్రి, డిసెంబరు 16: తిరుపతి పారిశ్రామికవాడలో త్వరలోనే మినీ ఉక్కు కర్మాగారం ఏర్పాటవుతుందని దుర్గాస్టీల్స్ చేంబేజింగ్ డైరెక్టర్ శ్రీ దుర్గాని రామారావు పేర్కొన్నారు. కర్మాగారం కోసం ఆరు ఎకరాలు సేకరించారు. 50 లక్షల రూపాయలతో ఈ కర్మాగారం 1974 ప్రాంతంలో ఉత్పత్తి ప్రారంభిస్తుంది. కార్బన్ స్టీల్, స్పెషల్ కోమియం స్టీలు స్టెయిన్‌లెస్ స్టీల్ రేకులను అది తయారు చేస్తుంది. (స్వ.వి.)

# గుంటూరు జిల్లాలో సహకార చక్కెర ఫ్యాక్టరీ

గుంటూరు, డిసెంబరు 16: గుంటూరు జిల్లాలో రెండున్నర కోట్ల రూపాయల పెట్టుబడితో 1250 టన్నుల చెరకు ఆడగల సహకార చక్కెర ఫ్యాక్టరీ వచ్చే సంవత్సరం నుండి పనిచేస్తుందని గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య పేర్కొన్నారు.

ఫ్యాక్టరీ పనిచేయడానికి ఏర్పాటులను ఖరారు గావించడానికి గురజాలలో చెరకు రైతుల సమావేశం జరిగింది. సహకార శాఖ వారు గురజాల ప్రాంతంలో ప్రచారం చేశారు.

## విజయవాడలో న్యూగ్రాండ్ సర్కస్

విజయవాడ, డిసెంబరు 16 : అన్నిరంగాలలో అభివృద్ధి సాగుతున్నట్టే సర్కసు రంగంలో కూడా అభివృద్ధి సాగుతున్నది. అవే కములయిన పనులు ఆధునికంగా ఆకర్షణీయంగా ప్రదర్శించడానికి నిరంతర కృషి సాగుతున్నది. ఇక్కడ మొన్నటినుండి ప్రారంభమైన న్యూగ్రాండ్ సర్కస్‌వారి పనులు చూస్తే ఈ అభిప్రాయం కలుగుతుంది.

ఏనుగుంతో శివపూజ చేయించారు. అభిషేకం, అర్చన, నైవేద్యం, హారతి ప్రదక్షిణం మొదలయిన కార్యక్రమాలు ఎంతో శిక్షణతో నిర్వహించాయి.

తాడుపై పులిని ఆటు నుండి ఇటు ఇటు నుండి ఆటు నడిపించారు. గోళాకారంగా పులితో చేయించిన ప్రదర్శన ఒకటి ప్రేక్షకుల అభిమానానికి గురి అవుతుంది.

స్త్రీలు చేసిన బాలెన్సు ప్రదర్శనలు కొన్నింటికి ప్రేక్షకులు కరతాళ ధ్వనులు గావించారు.

నిన్నటి ప్రారంభ ప్రదర్శనకు దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ టి. వి. శ్రీనివాసన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. శ్రీ సి. భోజారావు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం జరిపారు.

సర్కస్ మేనేజరు శ్రీ జె. ఎం. జుజీకాల్ ముఖ్య అతిథులకు స్వాగతం చెప్పి పూలమాలలు వేశారు. సకుటుంబంగా మూడు గంటలు కాలక్షేపానికి ఈ సర్కస్ ఒక అవకాశంగా చెప్పవచ్చు.

## ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ వార్షిక సంచికపై కాశ్మీర్‌లో నిషేధం

జమ్మూ, డిసెంబరు 16 : ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా వారపత్రిక 1973వ వత్సరపు వార్షిక సంచికను దగ్గర ఉంచుకోవడం, చెలామణి చెయ్యడాన్ని నిషేధిస్తూ జమ్మూ, కాశ్మీర్ ప్రభుత్వం నిన్న ఉత్తర్వులు జారీ చేసింది.

డోగ్రాలు, కాశ్మీరీలను గురించి కించపరిచే వ్యాఖ్యతో ఉన్న 'జమ్మూ అండ్ కాశ్మీర్' అన్న వ్యాసాన్ని అందులో ప్రచురించినందున ఈ చర్య గైకొనబడింది.

ఈ వ్యాసంవల్ల నిరసన తెలుపుతూ, రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు యిది ఎంతో ప్రోద్బలాన్ని కలుగజేసిందని పేర్కొంటూ రాష్ట్ర టూరిజం శాఖామంత్రి వీక్లీ నిర్వాహకులకు లేఖ వ్రాశారు.

## వ్యాసకర్త అరెస్టు

జమ్మూ, డిసెంబరు 16 : ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా 1973 వార్షిక సంచికలో జమ్మూ, కాశ్మీర్‌పై ప్రచురించబడిన వ్యాసానికి సహరచయిత అయిన శ్రీ బలరాజ్ పూరీని "అభ్యంతరకరమైన రచన" చేసినందుకు నిన్నరాత్రి అరెస్టు చేయడం జరిగింది.

డోగ్రాలు, కాశ్మీర్‌లను కించపరిచే విషయాలు ఆ వ్యాసంలో ఉన్నందుకు రాష్ట్ర ప్రభుత్వం నిన్నరాత్రి ఆ వార్షిక సంచికను నిషేధించి ఉన్నది.

శ్రీ పూరీ, పార్లమెంట్ సభ్యుడు షమీమ్ అహ్మద్‌షమీమ్ ఆ వ్యాసం వ్రాశారు.

శ్రీ పూరీ సాంఘిక కార్యకర్త ప్రస్తుతం రద్దయిపోయిన జమ్మూ స్వయం నిర్ణయాధికార సంఘటనకు ఆయన ఏర్పాటు చేశారు.

---:o:---

## రాష్ట్రంలో స్వాతంత్ర్య సమరయోధుల సమాఖ్య

హైదరాబాద్, డిసెంబరు 16 : ఆంధ్రప్రదేశ్‌లో అఖిలభారత స్వాతంత్ర్య సమరయోధుల సమాఖ్య రాష్ట్రశాఖ ఏర్పాటు చేయనున్నారు.

సమాఖ్యకు చెందిన నలుగురు సభ్యులుగల ప్రతినిధివర్గం ఈ విభాగం ఏర్పాటుకు సంబంధించిన సూచనలు యివ్వడానికి యిక్కడకు చేరింది.

---:o:---

## సున్నాన్ని లోడ్‌చేసే యంత్రం

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : భవన నిర్మాణానికి సున్నాన్ని తడి చేయడానికి రూర్కీలోని కేంద్ర భవన నిర్మాణ పరిశోధనా సంస్థ ఒక యంత్రాన్ని నిర్మించింది.

ఈ యంత్రం రోజుకు సుమారు ఏడు టన్నుల సున్నాన్ని తడి చేయగలదు. దీనిని ఒకే విభాగంగా పని స్థలానికి తీసుకు పోవచ్చు.

# నూలుమిల్లు పెట్టాలని రాష్ట్ర చేనేత సమాఖ్య నిర్ణయం

హైదరాబాదు, డిసెంబరు 16: చేనేత పారిశ్రామికుల అవసరాలు తీర్చే నిమిత్తం ప్రభుత్వ సహాయంతో ఒక నూలు మిల్లును నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ చేనేత సహకార ఉత్పత్తిదారుల సంఘాల సమాఖ్య కార్యవర్గం నిశ్చయించింది.

చేనేత ఉత్పత్తులకు మార్కెట్లు సంపాదించడానికి ఒక పరిశీలక బృందాన్ని బంగ్లాదేశ్, జపాన్ తదితరదేశాలకు పంపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలని కూడా కార్యవర్గం మొన్న గురువారంనాడు ఇక్కడ సమావేశమైనప్పుడు తీర్మానించుకున్నది.

చేనేత పరిశ్రమకోసంతమిళనాడులోమాదిరిగా సహకారరంగంతో నిమిత్తం లేకుండా విడిగా ఆర్థిక సహాయ సంస్థను ఏర్పాటు చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని అర్థించింది.

సభ్యులకు పంపిణీచేసే నిమిత్తం రంగులు, రసాయనిక ద్రవ్యాలు దిగుమతి చేసుకొనడానికి సమాఖ్యకు దిగుమతి లైసెన్సులు ఇవ్వవలసిందిగా కార్యవర్గం ప్రభుత్వాన్ని అర్థించింది.

---

చిలకలూరిపేట, డిసెంబరు16: గుంటూరు నుండి బొగ్గు తీసుకువస్తున్న లారీ యిక్కడకు సమీపంలోని గణపవరం ట్రంకురోడ్డు మీద ఒక గుర్రపుబండిని డీకొన్నది. గుర్రము, బండిలో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి మరణించారు. పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ బి. వెంకటస్వామి దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్తగా నిర్మించిన వెంకటేశ్వర ఆలయానికి కోర్టు రిసీవరు

విజయవాడ, డిసెంబరు 16: విజయవాడ సత్యనారాయణపురం రైల్వే స్టేషన్ సమీపంలో శ్రీ బాలాజీస్వామి వారి ఆధ్వరంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామివారి యాజమాన్యం బదలాయింపుకోసం శ్రీ రామానాయ సంకీర్తన సంఘం వారు దావా చేశారు. ఫస్ట్ అడిషనల్ సబ్‌జడ్జి నియమించిన కమిషనర్ ఆలయ యాజమాన్యాన్ని స్వీకరించారు.

ఆలయ యాజమాన్యాన్ని అప్పగించడానికి శ్రీ బాలాజీస్వామి నిరాకరించారని రెండులక్షల ఖర్చుతో ఆలయాన్ని సంఘం ఆవరణలో నిర్మించారని, దేవతా మూర్తుల ప్రతిష్ట జరిగిన తరువాత యాజమాన్యం అప్పగించవలసి ఉన్నదని రామకోటి సంఘం తీర్థకర్తలు శ్రీ జి. కృష్ణమూర్తి పేర్కొన్నారు.

అందువల్ల కోర్టు దావా చేశారు. రిసీవరును నియమించవలసిందిగా కోరారు. లోజు వారి సమాధానాన్ని కోర్టులో డిపాజిట్ చేయవలసిందిగా కోరారు.

శ్రీ ఎస్. జనవయ్య శాస్త్రిని రిసీవరుగా నియమించారు. డిసెంబరు 21న విచారణ వాయిదా.

## ఎరువుల రంగంలో ప్రాంతీయ సహకారానికి ప్రయత్నం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: ఎరువుల పరిశ్రమ "సహకార ప్రాంతీయాభివృద్ధి" కి త్వరలో ప్రయత్నం జరగగలదని పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ పి. కె. దాస్ నిన్న సూచించారు.

భారత ఎరువులసంఘం ఏర్పాటుచేసిన పదవ సభలో 'కీలక' ప్రసంగం చేస్తూ, అలాంటి సహకారానికి అవకాశం వున్నదని తమ విశ్వాసమని ఆయన అన్నారు.


మహాశివరాత్రికి హరిద్వారమందు ప్రారంభమగు "పూర్ణకుంభమేళా"కు ప్రత్యేకప్రోగ్రాం
**ఉత్తరదేశ యాత్రలు** (25 రోజులు)
భోజన, పడక వసతి గల రైల్వే టూరిస్టు క్యారేజీలు విజయవాడ, సాలూరుల నుండి 3—2—74 న బయలుదేరును. సీటు 1 కి రు. 475ం వివరములకు:—
(1) శ్రీనివాస యాత్రా స్పెషల్ కనకదుర్గా టూరిస్టు ఎదురుదాలా, విజయవాడ-4
లేదా (2) శ్రీ రామానంద స్వామీజీ, C/o రసాక అప్పారావుగారు సాలూరు, శ్రీకాకుళంజిల్లాకుగాని వ్రాయండి.

## చర్మ వ్యాధులు — అతిమాత్ర వ్యాధి

అన్ని రకాల చర్మ వ్యాధులకు—ఎగ్జిమా, చర్మం చిట్లుట, రసికారుట, స్కారిసిస్, పుర్రుజ్జానం లేకపోవుట
సిద్ధ అవుషధములు నివారణ నిస్తుంది.
అతిమాత్రవ్యాధి : దీర్ఘకాలంగా యీ వ్యాధితో బాధపడువారు మా మందులను వాడి, స్వస్థత పొందవచ్చును. మూడు నెలలలో నివారణ పొందవచ్చును. మా లీఫ్‌ఫిజిషియన్‌ను ఈ క్రింది కేంద్రములలో కలుసుకుని మందులు తీసుకొనవచ్చును. 30 దినముల కోర్సు అవుషధము రు. 75/-

సంప్రదించువేళలు: ప్రతిదినం ఉ. 9 నుండి మ. 12 & మ.2 నుండి సా: 5 వరకు.

17— తెనాలి— రత్నం లాడ్జి.
18— నెల్లూరు— కోమలవిలాస్‌లాడ్జి
19— తిరుపతి— పెరాటల్ లీమాన్

ANANDA VAIDYASALA
PALANI 624601 (Tamilnadu)

## అమ్మకమునకు

వాటర్ ప్రూఫ్ పేపరు షీట్సు, బిటుమినేలామినేటెడ్ హెసియన్ నంచులు తయారుచేయు వాటర్ ప్రూఫ్ లామినేషన్ ప్లాంట్, సింగరి 45k కుట్టుమిషను జపాన్ హెవీడ్యూటీ కుట్టుమిషను
వివరములకు :— బాక్స్ నెం. 4418
C/O ఆంధ్రపత్రిక, విజయవాడ 3.

శ్రీ: శ్రీ:
గుత్తికొండ వెంకటరత్నంగారు

## నిర్యాణము

మా తండ్రిగారైన శ్రీ గుత్తికొండ వెంకటరత్నంగారు (ప్రా. అలంకార్ బార్ అట్ లా రిటైర్డ్ సైన్‌షాపు) 9—12—73 తేదీ ఆదివారం భోజన పరమపదించారు. 'పెద్దఖర్మ' 19—12—73 తేదీ బుధవారం పటమటలంక, విజయవాడ—6లో మా స్వగృహమందు జరుపబడును. గాన తెలియజేయడమైనది. ఇట్లు,
పటమటలంక విజయవాడ.6 13.12.73
గుత్తికొండ సాంబశివరావు


## జీవితంలో మంచి కార్యములను వెలుగులోనికి రానివ్వండి

తమిళనాడు రాఫిల్ టిక్కెట్లు కొనండి

మొదటి బహుమతి
Rs. 1,00,000
(ఒక్కొక్క సీరీసుకు)

మొదటి నీ రెండవ బహుమతులు గెలుచుకున్న నెంబర్లకు ముందు మరియు వెనుక నెంబర్లకు కన్సోలేషన్ బహుమతులు మరియు అనేక ఆకర్షణీయమైన ఇతర బహుమతులు గలవు.

63వ డా జరుగు తేది,
11-1-1974
ఒక టిక్కెట్టు ధరము రు. 1/- మాత్రమే
పెద్ద బతి ఒక రూపాయి

గెలుపు ఒక లక్ష

జారీచేసినవారు: డైరెక్టర్ ఆఫ్ ఇన్‌పర్మేషన్ & పబ్లిక్ రిలేషన్స్, గవర్నమెంటు ఆఫ్ తమిళనాడు మద్రాసు 600009
ఉత్తర ప్రత్యుత్తరాలు చిట్టీలు డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్ (లాటరీ), మద్రాసు—600002 అను అడ్రసుకు మాత్రమే వ్రాయగలరు.


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.